# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత ద్వైమాస పత్రిక





Visit TFAS Home Page http://www.tfas.net ✿ June 2003 - July 2003



PRSRT STD
US Postage PAID

Change Service Requested

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

**Granite** **Marble** **Porcelain**
**Slate** **Ceramic** **Onyx**
**Travertine** **Tumbled Stones** **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers Free Estimates Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops Vanities Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

6, Lake Shore Drive, Parsippany, NJ 07054

# తెలుగు జ్యోతి

సంపుటి : 20 సంచిక : 4

జూన్ 2003 - జూలై 2003



**Board of Trustees**
**2002 & 2003**

**President**
***Dr. Satyaveni Rao***
6, Lake Shore Drive,
Parsippany, 07054
(973) 887-6152
president@tfas.net

**Vice-President & Cultural Events**
***Mr.Uppala Anantha Sudhaker***
30B, Reading Rd,
Edison, NJ 08817
(732) 906-9460
vicepresident@tfas.net

**Secretary**
***Mr. Bhanu Chivakula***
(732) 767-1955
19 Prestick Way
Edison, NJ 08820
secretary@tfas.net

**Treasurer**
***Ms. Kasinadhuni Radha***
6, David Street
Dover, NJ 07801
(973) 366-2177
treasurer@tfas.net

**Membership Services**
***Mr. Pingali Subba Rao***
(973) 635-2467
membership@tfas.net

**Community Affairs & Special Projects**
***Dr. Kalasapudi Srinivasa Rao***
(718) 347-9070
projects@tfas.net

**Youth & IT Services**
***Mr. Lanka Sreekant***
(908) 730-7127
info@tfas.net

**Advisor**
***Mr. Dama Venkaiah***
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1501, Pisaniello Court, South Plainfield, NJ 07080-2364
Phone: (908) 753-6589, Fax: (908) 753-6891, Email: kidambi1@aol.com

**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr. Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr.Devarakonda Srinivasa Rao, Dr.Kalasapudi Srinivasa Rao, Dr.Pemmaraju Venugopala Rao, Mr.Anantha Sudhaker Uppala


## మా మాట

జూన్ - జూలై సంచిక ఇప్పుడు అంటే అక్టోబర్ లో వచ్చిందేమిటని మీరంతా అనుకొంటున్నారా! అవును నిజమే, అనుకోని అవాంతరాల వల్ల ఈ సంచిక రావడం చాలా ఆలస్యమయ్యింది. ఈ ఆలస్యాన్ని సరిదిదుకోవడానికై తరువాయి రెండు సంచికలు త్వరత్వరగా తేవడానికై కృషి చేస్తున్నాము. మీమీ ఆర్టికల్స్ తెలుగులో టైపుచేసి పంపిస్తే మాకు చాలా సౌకర్యంగా ఉంటుంది. ఇప్పుడు తెలుగులో టైపు చేయడం చాలా సులభం, ఎన్నెన్నో సాఫ్ట్‌వేర్స్ దొరుకుతున్నాయి. కొన్ని ఉచితంగా కూడా లభిస్తున్నాయి. మీకు ఈ వివరాలు కావాలంటే మమ్మ్మ సంప్రదించగలరు.

గత మూడు మాసాల్లో తెలుగు కళాసమితి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించింది. అలాగే TLCA, FTC, TAGDV మరియు ఇతర సంస్థలు నిర్వహించిన కార్యక్రమాల్లో పాలుపంచుకొంది. మల్లాది సోదరుల సంగీత కచేరీ, డా. నేదునూరి గారి సంగీత కచేరి, సారస్వత సమూహం, ఆర్. పి. పట్నాయక్ మ్యూజికల్ కాన్సర్ట్, FTC తెలుగు సాంస్కృతిక కార్యక్రమం, TLCA Telugu Cruise ఈ మూడు నెలల్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు. వరుణుడి కోపంతో వేసవి వనభోజనాలు రద్దు చేయాల్సి వచ్చింది.

వేసవి వచ్చిందంటే సందడే సందడి ... ఆంధ్రదేశ ప్రయాణాలు, అమెరికాలో విహార యాత్రలు, ఇళ్ళల్లో పార్టీలు, వనభోజనాలు, సాంస్కృతిక/సారస్వత కార్యక్రమాలు.. ఎండాకాలం అప్పుడే అయిపోయిందా అని పిస్తుంది. ఈ వేసవి మీ అందరూ సరదాగా, సంతోషంగా గడిపారని తలుస్తాను.

మీ.... - అనంత సుధాకర్

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | మా మాట | 3 |
| 2 | అధ్యక్షురాలి కలం నుండి.... | 5 |
| 3 | రాజా-లక్ష్మి అవార్డు | 5 |
| 4 | అద్దం - యన్.యస్.యన్. మూర్తి | 7 |
| 5 | Hibuscus on the lake–Prof.VN Rao | 9 |
| 6 | A Happy Mooment - Suprabha | 10 |
| 7 | ఆకుల కబుర్లు - మంగళా కందూర్ | 11 |
| 8 | TFAS Elections Nomination Form | 15 |
| 9 | పంచ కన్యలు - గురజాడ సూర్యకుమారి | 19 |
| 10 | మెఱుపులు .... - వేమూరి వేంకట రామనాథం | 22 |
| 11 | సారస్వత సమూహం నివేదిక | 23 |
| 12 | శ్రీ కృష్ణ వేమూరికి నివాళులు | 25 |
| 13 | ఎదకంటి చూపు - కె.బి.లక్ష్మి | 27 |
| 14 | శ్రీవాణి - దూపాటి శేషుకుమారాచార్యులు | 28 |
| 15 | చినుకు - దూసి ధర్మారావు | 28 |
| 18 | Matrimonials | 29 |
| 19 | Why India Poor?... - Dr. Satyanarayana Gavarasana | 31 |
| 20 | ఎడారిలో అద్భుతం-ప్రొ.ఖరిడేహాల్ వెంకటరావ్ | 34 |


ముఖచిత్రం : సరస్వతీ నమస్తుభ్యం...


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Manage-ment of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# IMMEDIATE
# CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## అధ్యక్షురాలి కలం నుండి.......

తెలుగు జ్యోతి పాఠకులకు,

నమస్కారములు.

అనివార్య కారణాలవల్ల ఈ సంచిక ప్రచురణ చాలా ఆలస్యం అయ్యింది. ఇందుకు మా క్షమాపణలు. సహృదయంతో అర్ధం చేసుకోవలసిందిగా అర్ధిస్తున్నాను. తరువాయి రెండు సంచికలను నవంబర్, డిసెంబర్ మాసాల్లో వెలువరించి ఈ ఆలస్యాన్ని దిద్దుకోవడానికి కృషి చేస్తున్నాము.

ఎంతో కాలం గజగజ లాడించిన చలి కాలం ముగిసింది. రంగురంగుల వసంతం గడిచింది. మనందరం బాగా ఇష్టపడే వేసవి తన ప్రతాపాన్ని చూపించి వెళ్ళిపోయింది. ఆకురాలుకాలం మొదలయ్యింది. మీ అందరి సహాయ సహకారాలతో గత నాలుగైదు మాసాల్లో తెలుగు కళాసమితి ఎన్నెన్నో కార్యక్రమాలు నిర్వహించింది.

చాలాకాలం తర్వాత, తెలుగు కళాసమితి CMANA తో చేతులు కలిపి మల్లాది సోదరులను సత్కరించడం సంతోషింపదగ్గ విషయం. బ్రిడ్జివాటర్ దేవాలయ ప్రాంగణంలో జరిగిన సంగీతకచేరీకి సుమారుగా 250 మంది ప్రేక్షకులు విచ్చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ముమ్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని మా సంకల్పం. సంగీత కళానిధి డా. నేదునూరి కృష్ణమూర్తి గారి సంగీత కచేరి కార్యక్రమం సెప్టెంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ప్రముఖ విద్వాంసుడి సంగీత కార్యక్రమానికి విచ్చేసిన వారంతా గానామృతాన్ని గ్రోలి నందించారు. ఈ రెండు కార్యక్రమాలను జయప్రదం చేసినందుకు మా కృతజ్ఞతలు. వఋన దేవుడు కరుణించనందున ఈ వేసవి వనభోజనాలను, చివరి క్షణంలో రద్దుచేసినందుకు చింతిస్తున్నాము.

తెలుగు కళాసమితి వెబ్‌సైట్లో కొన్ని మార్పులు చేర్పులు చేసాము. ఈ వెబ్‌సైట్‌ను ఇంకా చాలా మెఋగులు దిద్దాల్సి ఉంది. ఈ విషయంలో ప్రతిభ కలిగిన వాలంటీర్లు ముందుకువచ్చి తమ సహాయాన్ని అందించాలని వినతి.

తానా 25సంవత్సరాల పండగను ఘనంగా జరుపుకుంది. కాలిఫోర్నియా రాష్ట్రంలోని San Jose లో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారుగా 8000 మంది విచ్చేసి జయప్రదం చేసారు. అమెరికా ఖండంలోని వివిధ ప్రదేశాలనుండి మరియు ఆంధ్రదేశంనుండి వెచ్చేసిని కళాకారులు తమ ప్రతిభను చూపించి ప్రేక్షకులను అలరింపజేసారు. ఈ వేడుకలు ఘనంగా జరగడానికి కృషి సల్పిన నిర్వాహకులకు అభినందనలు.

తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం (TLCA), తెలుగు కళా సమితి మరియు పరిసర రాష్ట్రాల తెలుగు సంఘాల సహకారంతో అక్టోబర్ మాసంలో Telugu Cruise విహారం నిర్వహించారు. ఈ జలవిహారానికి అనేక సంఖ్యలో విచ్చేసి ఆనందించి నిర్వాహకులకు సంతోషాన్ని అందజేసినందుకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘానికి హృదయపూర్వక అభినందనలు. పరిసర రాష్ట్రాలలోని తెలుగుకుటుంబాలను చేరువ చేయాలన్న మా ప్రయత్నాన్ని సఫలీకృతం చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. మనమంతా కలిసి పనిచేస్తే అద్భుత విజయాలను సాధించవచ్చు.

చివరగా ఒక ముఖ్యమైన విషయం. తెలుగు కళాసమితి ఎన్నికలు వచ్చేస్తున్నాయి, కార్యవర్గంలో పనిచేయడానికై ముందుకురండి. TFAS ట్రస్టీలుగా ఎన్నికవడానికై apply చేయగలరు. ఇందుకు కావలసిన అప్లికేషన్ ఫారం వెబ్‌సైట్లోఉంది, అలాగే ఈ సంచికలోను ముద్రించబడింది. మీకు తెలిసిన వారు ఎవరైన ఉత్సాహం చూపిస్తే, మాకు తెలియ పరచగలరు. యువతరం మరియు నవతరం ఈ సమితిని నడిపించడానికి ముందుకు వచ్చి, మన సంస్కృతిని మరింత పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉంది.

ఇట్లు మీ నేస్తం. - సత్యవేణి

---

## ప్రొఫెసర్ బిరుదురాజు రామరాజుకు రాజా-లక్ష్మి అవార్డు

ప్రస్తుత సంవత్సరానికి రాజా-లక్ష్మి అవార్డుకు ప్రొఫెసర్ బిరుదురాజు రామరాజు గారు ఎంపిక అయ్యారు. ఈ అవార్డుకింద రామరాజు గారికి లక్షరూపాయల నగదు, ప్రశంసాపత్రాన్ని నవంబర్ 19వ తేదీన హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో బహుకరించనున్నట్టు శ్రీరాజా-లక్ష్మీ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ పి. వి. రమణయ్యరాజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికాలోని న్యూజెర్సీకి చెందిన డాక్టర్ కె.వి.రావు, డాక్టర్ జ్యోతిరావు అవార్డుకు కూడా ప్రొఫెసర్ బిరుదురాజు రామరాజు ఎంపికయ్యారు. ఈ అవార్డును అమెరికాలోని న్యూజెర్సీలో జరిగే కార్యక్రమంలో బహుకరిస్తారు. అవార్డును స్వీకరించడానికి అమెరికాలోని న్యూజెర్సీ వెళ్ళి, రావడానికి అయ్యే ప్రయాణ ఖర్చులను న్యూజెర్సీకి చెందిన డాక్టర్ కిడాంబి రఘునాథ్ భరించిడానికి ముందుకు వచ్చినట్టు రమణయ్య రాజా తెలిపారు. వరంగల్ జిల్లాకు చెందిన ప్రొఫెసర్ రామరాజు 2000 సంవత్సరంలో శివానంద ఎమినెంట్ సిటిజెన్ అవార్డును అందుకున్నారు.

### సూర్యనారాయణ మూర్తికి లక్ష్మీరాజ వైదిక పురస్కారం.

లక్ష్మీరాజ వైదికపురస్కారం 2003కు తూర్పు గోదావరి జిల్లా అమలాపురంకు చెందిన బ్రహ్మశ్రీ ఇ. సూర్యనారాయణ మూర్తి ఎంపికైనట్టు రమణయ్య రాజా తెలిపారు. శ్రీ రాజాలక్ష్మీ ఫౌండేషన్ లక్ష్మీరాజ వైదిక పురస్కారమును 1994లో ఏర్పాటు చేసింది. తన తల్లి తండ్రులైన ఎం. ఆదినారాయణ, ఎం. అన్నపూర్ణమ్మల స్మారకార్థం అమెరికాకు చెందిన డాక్టర్ ఎం.డి.ఎన్.రావు ఈ అవార్డును నెలకొల్పారు. ఈ పురస్కారం కింద సూర్యనారాయణ మూర్తిగారికి 10 వేల రూపాయల నగదు, ప్రశంసాపత్రాన్ని బహుకరిస్తారని శ్రీ రమణయ్య రాజా తెలిపారు.

# South Indian Specialties

*(Your One-Stop Specialty Store)*

*1655-260 Oak Tree Road (Shop Rite Complex), Edison, NJ 08820*

Phone: (732) 205-0261/0262, Website: www.sisshoping.com

Tue - Fri, 12 noon - 9 pm, Sat - Sun 11 am - 9 pm , Monday Closed

Snacks, Savories, Sweets, Religious Items, Gift Items, Classical Dance Jewelry, Traditional Clothing (Dhothis, Sarees & Pattu Pavadai). Speciality Cooking Aids, Madras Coffee, Festival Packages, Banana Leaves, Books & Magazines (Tamil, Telugu, Kannada, Malayalam), Spices, Condiments & Carnatic Music Accessories etc.

తెలుగువారికి అపురూపమైన, పూతరేకులు, కజ్జికాయలు, బొబ్బట్లు, అత్రిసాలు, నువ్వు, శనగ, కంది, కొబ్బరి, కరివేపాకు, నల్లకారా, పప్పుల, చట్నీ పొళ్లు, గోంగూర, మిరపపండు పచ్చళ్ళు, రుబ్బిన ఇడ్లీపిండి, జి.పుల్లారెడ్డి మిఠాయిలు ఇంకా ఎన్నెన్నో ప్రత్యేకమైన మీకు ప్రీతిపాత్రమైన, అవసరమైన వస్తువులతో అలరారు న్యూజెర్సీలో మొట్టమొదటి దక్షిణ భారత అంగడి.

*Come and experience the splendor of South India*

# GRAND OPENING

Camcorder | Watches | Toys

Cell-Phone | Perfumes | Sumeet

DVD-VCR | Microwave | Ultra

**220-VOLT APPLIANCES**

CORAL · PEARL · JADE · GARNET

**COSMETICS • ROTI-MAKER • WATCH-BATTERY • PHONE-CARDS**

## OAK TREE APPLIANCES

1655-250, Shop Rite Plaza, Oak Tree Road, Edison 08820

**Tel. : 732-767-9111/9116**

# అద్దం

యన్.యస్.యన్. మూర్తి

అది 1988వ సంవత్సరం, జనవరి నెల, నేను సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో చీఫ్ ఇంజనీర్‌గా పని చేసి రిటైరై పదిరోజులు అయింది. భార్యా వియోగం కలిగి అప్పటికే ఆరు నెలలయింది.

ఒక రోజున అమెరికాలో ఉన్న మా అమ్మాయి మేరీ నుండి ఫోను వచ్చింది. దాని సారాంశం. నాలుగేళ్ళ నా మనుమడు తాతను చూడాలంటున్నాడని, నన్ను అమెరికా వచ్చి ఆరు నెలలు వుండమని. దాని మాట ప్రకారం ఫిబ్రవరిలో బోస్టను చేరుకొన్నాను. మేరీ, అల్లుడు జార్జి, మనుమడు జాన్ లోగెన్ ఎయిర్ పోర్టుకు వచ్చి సాదరంగా రిసీవు చేసుకొన్నారు. అది అమెరికాకు రావడం మొదటిసారి.

నా అలవాటు ప్రకారం వచ్చిన మూడోరోజున మార్నింగ్ వాక్‌కు వెళ్ళేను. ఆ మైదానంలో చాలమంది మార్నింగ్ వాక్ చేస్తున్నారు. కొంతమంది Walkman ఉపయోగించి మ్యూజిక్ వింటూ నడుస్తున్నారు. నాకు కూడా ఒక Walkman వుంటే హాయిగా సంగీతం వింటూ నడవాలనిపించింది. కానీ కొనడానికి నా దగ్గర డాలర్లు లేవు. అమ్మాయిని అడగడానికి సాంప్రదాయం అడ్డు వచ్చింది. ఎందుకంటే ఆడపిల్లలకు తల్లిదండ్రులు పెట్టాలి కాని దాని నుండి ఏమీ తీసుకోకూడదన్న సిద్ధాంతాన్ని నమ్మినవాళ్ళలో నేనొకడిని.

అమెరికా వచ్చి వారం రోజులయింది. ఆ వేళ శనివారం. అమ్మాయి యథాప్రకారం, ఇల్లు వూడ్చడం, అంట్లు తోముకోవడం, బట్టలు వుతుక్కోవడం మొదలైన పనులలో నిమగ్నమయింది. నన్ను పిలిచి "నాన్నా! జార్జి ఉదయమే Job కు వెళ్ళిపోయేడు. ఈ సైంటిస్టులకు సెలవు అంటూ వుండదు. అస్తమానం రిసెర్చి వర్కులోనే మునిగి తేలుతూ వుంటారు. జాన్ ఉదయం నుంచి దగ్గుతున్నాడు, కాస్త ఈ వీధి చివరనున్న మెడికల్ షాపుకు వెళ్లి దగ్గు మిక్చరు పట్టుకొనిరా. దీనికి డాక్టరు Prescription అక్కరలేదు అని అంటూ పది డాలర్ల నోటు నాచేతిలో పెట్టింది. నేను మందు తీసుకొని కౌంటరు దగ్గర ఖరీదు చెల్లించి మిగతా చిల్లర జేబులో వేసుకొన్నాను. ఎందుకో షాపులో తక్కిన సెక్షన్లు చూడాలనిపించింది. మళ్లీ లోపలకి వెళ్ళను. ఎలక్ట్రానిక్స్ సెక్షనులో Walkman కనపడింది. దాన్ని పొందాలన్న కాంక్ష నాలో బాగా పెరిగింది. ఖరీదు ఇరవై డాలర్లు. నా దగ్గరవున్నవి రెండు డాలర్లే. షాపులో జనం ఒకరో ఇద్దరు వున్నారు. Cashier లేడీ ఎవరో కష్టమరుతో బిజీగా వుంది. సడన్‌గా ఏమయిందో నాకు తెలియదు. అటు ఇటు చూసి Walkmanను లాగు జేబులో పెట్టేశాను. "నువ్వు చేస్తున్న పని మంచిది కాదు" అని గోల పెడ్తున్న అంతరాత్మ నోరు నొక్కేశాను. Exit గేటు దాటుతుంటే Cashier "Sir! your have not paid for the goods you have taken" అని నన్ను వెనక్కి పిలచింది "మందుకు Pay చేశాను కదా" అని అన్నాను. "Take the thing out of your pocket, old man" అంటూ గద్దిస్తూ నా దగ్గరకు వచ్చింది. Walkman తో సహా నా దొంగతనం బయట పడిపోయింది. Cashier వెంటనే సెక్యూరిటీదారును పిలవడం, అతడు నా జేబు పాకెట్ వెతికి నా దగ్గర 20 డాలర్లు లేవని తెలుసుకొని, నన్ను దొంగగా జమకట్టడం నిమిషాల్లో జరిగిపోయింది. రెడ్ హాండెడ్‌గా పట్టుపడడంతో నేను ఏమీ మాట్లాడలేకపోయాను. కాసేపటికి పడవంత పోలీసు కారు పెద్దగా Siren ఊదుకొంటూ రావడం, ఆఫీసర్ నన్ను పోలీసు స్టేషనుకు తీసుకొని పోయి cellలో ఉంచడం జరిగింది. మా ఇంటి ఫోను నంబరు తీసుకొని ఆఫీసరు ఫోను చెయ్యగానే, ఆఘమేఘాలమీద అమ్మాయి, అల్లుడు మనుమడు స్టేషనుకు చేరుకొన్నారు.

ఆఫీసరు చెప్పిన నా horrible story విన్నట్టున్నారు జార్జి నన్ను మిర్రున చూసి "వయసు మీద పడింది. కాని బుద్ధి రాలేదు. ఛీ" అంటూ చీదరించుకొని వెళ్ళి బెంచీ మీద కూర్చున్నాడు. పెళ్ళిలో కారు కొని ఇమ్మని అడిగితే ఇవ్వలేదన్న కోపం అతనిలో ఇంకా ఉంది అని అనుకొన్నాను.

అమ్మాయి కూడా "నీ మొహం చూడ్డానికే సిగ్గుగా వుంది నాన్నా" అని నా వైపు అసహ్యంగా చూసింది. కాని ఎంత లేదన్నా నా రక్తం పంచుకొని పుట్టిన కూతురుగా. ఆవేశం అణుచుకొని, జరుగుతున్న గందరగోళం చూసి ఏడుస్తున్న జాన్‌ను దగ్గరకు తీసుకొని "ఎందుకు ఈలాంటి పనిచేశావు నాన్నా! నువ్వు కావాలని అడిగితే ఒకటి కాదు పది Walkmanలు కొని ఇచ్చేవాళ్ళం మేము. ఎంత పెద్ద ఉద్యోగం చేసినా ఎన్నడూ లంచం పుచ్చుకోకుండా నీతిగా బ్రతికావు. జీవితంలో ఎప్పుడూ అబద్ధం ఆడి ఎరుగవు. ప్రభువు బోధించిన ధర్మసూత్రాలను తూచా తప్పకుండా అనుసరించేవాడివి. మరి ఎందుకు ఇంత హీనమైన పనిచేయడానికి వడికట్టేవు" అని రెట్టించి అడిగింది. ఎందుకు చేశానో కారణం నాకు తెలిస్తేగా దానికి చెప్పడానికి. "అమ్మా ఏమవుతుందంటావు?" అని ఎదురు ప్రశ్న వేసేను. "ఏముంది. నువ్వు చేసిన ఘన కార్యం రేపు Local News Paperలో వస్తుంది. మా పరువు, మన దేశపు పరువు గంగలో కలిసావు. కోర్టులో జడ్జి నిన్ను జరిమానాతో వదలివేయవచ్చు. లేక జైలుశిక్ష కూడా వేయవచ్చును. కాని, ఒకటి మాత్రం Sure నీ వీసా Cancel చేసి నిన్ను వెంటనే ఇండియా తిరిగి పంపివేయడం ఖాయం".

"అలా జరగడానికి వీల్లేదు. నేను జాన్‌ను వదలిపెట్టి ఇండియా వెళ్లను చచ్చినా ఇండియా వెళ్లను. వెళ్ళనంటే వెళ్ళను." అని అంటూ గట్టిగా కేకలు వేస్తున్నాను.

ఇంతలో గభాలున cell తలుపులు తెరుచుకొన్నట్లయింది, కాదు నాగది తలుపులే తెరుచుకున్నాయి.

"నాన్నా! ఏమిటిది? పగలు నిద్రపోవడమే కాకుండా ఏమిటీ పలవరింతలు నీకింకా Jet Lag తీరినట్లు లేదు" అని అంటూ మేరీ నన్ను తట్టిలేపింది. అప్పటివరకు దీర్ఘ సుషుప్తావస్థలో వున్న నాకు మెలకువ వచ్చింది. "ఎందుకలా అంత గట్టిగా అరిచేవు? ఏమయింది నీకు నాన్నా?" అని అమ్మాయి అడిగితే నా చిత్రమైన కలను దానికి వివరించాను. "బాగానే వుంది నీకల. జార్జి నీ కోసం డైనింగ్ హాల్లో ఎదురు చూస్తున్నాడు. భోజనానికి రా" అని అంటూ మేరీ మేడ మీదనుంచి క్రిందకు దిగింది. భోజనాల దగ్గర నా కల గురించి చెప్పుకొని అమ్మాయి, అల్లుడు పకపకా నవ్వుకొన్నారు. మనుమడు జాన్ కూడా వాళ్లకు తాళం వేశాడు. మా అల్లుడు "భలేవారు మామయ్యగారూ!" అంటూ నన్ను వేళాకోళం చేశాడు.

ఆ రాత్రి బాగా నిద్రపోయి మరునాడు ఉదయం లేచేటప్పటికి నా ఎదురుగుండా వున్న టేబిల్ మీద కొత్త Walkman దర్శనమిచ్చి నన్ను వెక్కిరిస్తూ చూసినట్లయింది.

***

*Bringing you taste of Hyderabad...*

# Deccani

## Authentic Hyderabadi Cuisine

*Food From the Fabled Land of*
*Hyderabad (Deccan), India*

**Biryanis * Kebaabs**
**Kheema * Naan aur Rotiyan**
**Baghara Baingan * Mirchi-ka-Salan**
**Double-ka-Meetha * Khubani-ka-Meetha**
**And much more...............**

Saath Samunder Paar,
Hyderabadi Khana!
Parivaar Ke saath,Zaroor Aana!

***Celebrate your Birthday with us and take $10 Off***

**691 Route1South & Wooding Avenue, Edison NJ 08817**
**Tel 732 819 9110, 732 819 0404, e:dndfoods@yahoo.com**
**(Former Madras Gardens/Mothi Mahal location)**

**Introducing Lunch Buffet for only $8.95**
**Monday, Wednesday, Thursday and Friday from 12 Noon onwards**
**Includes Rice with: Two Vegetable Curries, Daal or Sambar, Tandoori Chicken/Chicken/Lamb Curry, Papad, Salad and Dessert with Naans served fresh at the table.**

*Bringing you Home Food......*

# Dakshin Café

*A South Indian Tiffin Home*

**Separate Exclusive Vegetarian Kitchen**
**Personalized, attentive 'Service with a Smile'**
**Conveniently located, with ample parking**
**Wide selection of Tiffins and full Meals**
Traditional South Indian 'Tumbler Coffee' is our special attraction
**OPEN ALL SEVEN DAYS**

691 Route1South & Wooding Avenue, Edison NJ 08817
Tel 732 819 9110, 732 819 0404, e: dndfoods@yahoo.com
*(Former Madras Gardens location)*

# Excerpts From "Hibiscus on the Lake: Twentieth-Century Telugu Poetry from India" Edited and translated by Prof. Velcheru Narayana Rao

*[Prof. Velcheru Narayana Rao gaaru is the Krishnadevaraya Professor of Languages and Cultures of Asia at the University of Wisconsin–Madison. He has prolificly penned and published translations and commentaries of classical as well as modern telugu literature. "The Sound of the Kiss, or The Story That Must Never Be Told", a translation of pingaLi soorana's kaLaapoorNOdayamu, co-authored with David Shulman and "Hibiscus on the Lake: Twentieth-Century Telugu Poetry from India" are his latest works. Here, we present a few excerpts from the latter with his kind permission. Please visit http://tinyurl.com/nm36 for amazon.com's listing of his works.]*

## The Vedantist - SRI SRI

You say it's nothing,
it's all an illusion.

My friend, Vedantist,
what do you say?

What we see isn't there?
What we hear isn't teal?
The world doesn't exist?
A dream
unreal
nothing, nothing?

You say it's nothing?

The Rolls Royce of the rich man
is nothing?

The thick wallet of the millionaire
is nothing?

The machine gun, the poison gas
are nothing?

You say they're nothing?

The farmer's sweat
the worker's grief
the beggar's hunger

they are nothing?

Hurricanes, earthquakes,
revolts, war
war war war war.

All nothing?
Nothing?

What do you say? Nothing?

The world's not real
a dream
an illusion
nothing, nothing.
Really?

You say it's all nothing?

## Your Chariot
## VISWANATNA SATYANARAYANA

Lord,
your chariot sped along
given to reckless speed, and my body
was crushed under it-blood gushed out in rivulets.

Dazzling, luminous, your chariot didn't stop
to see what this bump was
Didn't even look back
at my sudden dying cry.

Tomorrow
your charioteer will clean
my blood off the wheels. But, lord,

from the millions of' bloodstains
marking the wheels,
how will you know
which was mine?

## Me on the Wall - AJANTA

The mirror is not your body hanging from the wall
It's you

There's always a magician behind your image
And a hero on a horse
A clown breaking into the secrets of the world outside

The mirror is your innermost world

Since I couldn't bring out
the images moving on waves in the mirror
I entered straight into the mirror myself
Now what's in the mirror is not my hnsge

It's me
without a body

## Hibiscus on the Lake
## CHAVALI BANGARAMMA

The plant saw the beauty of water,

the flowering plant with bright red flowers.
She told me all about water.

Bending over the water to put on her *bottu*,
she saw the beauty of water.

I watched the loveliness,
Until I fainted.
Snakes like trees ran through the lake.

The plant saw the beauty of water,
the flowering plant with bright red flowers.

The sky saw it all.
It trembled in fear
and fell down on the banks.
The sun went up the tree
too scared to look.

The plant saw the beauty of water,
the flowering plant with bright red flowers.
She spread out her hair
Her *bottu* fell off.
The banks shed tears
and the shore was shaken.

The plant with bright red flowers,
bending, still bending
told me of the beauty of water.

The hibiscus talked to me.

### I Was One of Them - JASHUVA

A man from my country spoke to the world
assembly of religions and they approved.
A merchant from my land defied the powers
of five continents with a spindle.
A scholar from my home sat on the highest
teacher's chair in the land of the whites.
A poet of my people won the honor
of all the world, the Nobel prize.
It was our man who told you trees have feelings
and proved it all with scientific evidence.

I was counted out,
but to tell the truth
we were all sons
of the same mother.

### Seen from an island in Godavari
### ISMAIL

big white sheet of paper

a line across
and a line straight
on one corner

sailboat
what's below is river
and above is sky

could be

## A Happy Moment
**- Suprabha**

I say 'Hello' to the trees
each & every one
on the way.

I sing with the birds
merrily, merrily
all the way.

I play with that brook
like a child in the park

I think to my self
'Wow!' what a way to live!
Life suddenly feels
like a royal (smooth) highway
and a path full of flowers,

Flowers bright and golden
blooming in the heart
skies vast & crimson
shining on the top

Winking at me
in a naughty way
A deer, scampering on its way

Something flashing in the front
A smile crossing on the lips

Thoughts wild & wonderful
racing through the mind
Poems one by one in a line
rising from the heart

Listening to the songs
Praying to the Gods
I thank my lucky stars
For bringing me on the earth &
For blessing me with this gift
A joy of beauty,
Love of nature
and a Life to enjoy.

Thanking in the mind
Poetry in the heart
Music from the car
Beauty everywhere
what else can I hope, to start my day
in life?



# ఆకుల కబుర్లు

-మంగళాకందూర్, ఫొండులాక్, విస్కాన్సిన్

ఆకుల అంటే తమలపాకులు, విస్తరాకులు, అరటి ఆకులు అని అనుకుంటున్నరా? కాదు సుమండి. పేక ముక్కలను కొన్నిప్రాంతాల్లో ఆకులంటారు..

పాతిక ముప్పై ఏళ్ళక్రితం మగవారు, high society ladies ఎక్కువగా cards ఆడేవారు.. కాని రానురాను middle class ladies కూడ దీనికి అలవాటు పడ్డారు. ఏ ఆటగాని, పనిగాని వ్యసనమవకుండా చూసుకొంటే ఇంట్లోవారికి బాధగా వుండదు.

నాకు రమ్మీ అంటే చాలా ఇష్టం. అలా అని నేను జూదరినికాను. నా లిమిట్స్ నాకు తెలుసు. నన్ను నేను బాగానే కంట్రోల్ చేసుకోగలను. స్టేక్స్ లేకపోతే ఆటలో పస వుండదు కాబట్టి, చాలా చిన్న stakes తో ఆడుతాను. నా సర్కిల్‌లో అందరూ సంసారపక్షంగా చిన్న స్టేక్స్‌తో ఆడుతాం. వీలయితే, ప్రతిరోజు ఆడుతాము. అవకాశం లేకపోతే పదేళ్ళయినా పేక ముట్టను.

అసలు చెప్పాలంటే మాకు 10 ఏళ్ళ వయసున్నప్పుడే మానాన్నగారు ఆదివారాలు మాతో 6 ముక్కల సెట్లాట ఆడేవారు. రెండు పిక్చర్ జోకర్స్ వుంటాయి. సీక్వెన్స్ కంపల్సరీ కాదు. any sets రెండు చెయ్యాలన్నమాట. డబ్బు పెట్టిగాక సరదాగా ఆడేవారం. ఆటీన్ సెవెన్ అనే donkey ఆట కూడ పిల్లలం ఆడేవాళ్ళం. కానీ ఇప్పుడదేమిటో పూర్తిగా మరచిపోయాను. తెలివైనవారు chess, cards, bridge ఆడుతారంటారు. ఆ వయసులోనే మా నాన్నగారు ఓ రెండు ఆటలు మాకు నేర్పారంటే నమ్మండి.

అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ clearance అంటే నాకెంతో ఇష్టం. ఇద్దరాడితేనే నాకు నచ్చుతుంది. మొదట చెరి నాలుగు ఆకులు వేసి, మరోనాలుగు ఆకులు క్రింద తెరచిపెట్టాలి. తమ చేతిలో వున్న వాటిలో ఖల్ అయినదానిని కలిపి తీసుకుని, మన ముందు మూసి వుంచుకుంటాం. క్రింద రెండువుందనుకోండి మన దగ్గర ఏస్, మూడు వుంటే, క్రిందవున్న రెండు మీద మన ఏస్ వుంచి 3 అని చెప్పాలి. next మన ఆట వచ్చినప్పుడు తీసుకోవాలి. ఎదుటి వారి దగ్గర 2, 5 వుందనుకోండి, ఆ 3 మీద రెండు వుంచి 5 అని చెబుతారు. ఒక్క వేళ ఇవేవీ లేకపోయి, 3 వుంటే అది వేసి తీసుకోవచ్చు. మొత్తం points 10 వుంటాయి. ఆకులకు ఒకటి, ఎక్కువ స్పేడ్ వుంటే ఒకటి స్పేడ్ 2 కు రెండు, డైమండ్ 10కు రెండు, ప్రతి ఏస్ కు ఒకటి చొప్పున నాలుగు వుంటాయి. క్రింద ఆకులు లేక తీసుకుంటే ఒక పాయింట్ extra. ఇదే clearance అన్నమాట!

సిక్టీస్‌లో కర్నూల్ లో వుండగా మావారు bossను సంతోషపరచటానికి గాను సెలవు రోజుల్లోను, దీపావళి, దసరా... ఒకటేమిటి అన్ని పండుగల్లోనూ వారింటికెళ్ళి ఆడేవారు. నన్ను చిరాకుపరుస్తూ. అప్పట్లో మేము ఎవరమూ ఆడాలని అనుకొనేవారం కాదు. పిల్లలు చిన్నవారు కాబట్టి వారి చదువు సంధ్యలే మాకు ముఖ్యంగా వుండేవి.

బట్ సెవెన్‌టీస్‌లో రైల్వేలో వున్నప్పుడు పిల్లలు హైస్కూల్‌లో వుంటే వారి చదువు విషయంలో అప్పుడు నా అవసరం ఎక్కువగ లేదు కాబట్టి నేను ఫ్రీ అన్నమాట. ప్రతి శనివారం club లో family day. మావారు పిల్లలు తొమ్మిదిగంటలకల్లా ఇంటినుంచి వెళ్ళేవారు. నేను 11 దాకా పేక ఆడేదాన్ని ఫ్రెండ్స్‌తో. ఎవరో ఒకరు నాకు lift ఇచ్చేవారు ఇంటిదాకా. పిల్లలు స్కూలుకు, శ్రీవారిని ఆఫీసుకూ తరిమేక, ఇంట్లో పనులన్నీ ముగించుకుని 11నుండి నాలుగు వరకూ అప్పుడప్పుడు ఎవరో ఒకరింట్లో వేసుకొనేవారం sessions.

డాక్టర్స్ Mrs. & Mr. Kohli అని పంజాబీ వాళ్ళు వుండేవారు. ఆయన ఎక్కువగా bridge ఆడేవారు. ఆవిడేమో మాతో రమ్మీ ఆడేది. ఎప్పుడూ గెలుస్తుండేది. ఆవిడ ఫుల్ కౌంట్ ఇవ్వడం నేనెప్పుడూ చూడలేదు. కాని, ఆవిడ మోసంగ wrong show చూపుతూ, పాయింట్స్ తక్కువగా కౌంట్ చెబుతుండేవారు. అప్పటినుండి ఆవిడ షో చేస్తే అందరం జాగ్రత్తగా చూసేవారం. ఎన్నిమార్లని తప్పు కౌంట్‌ను పట్టుకోగలం? తను ఆడేటప్పుడు pack చేసిన వారికెవరికీ చూపేదికాదు. కౌంట్ గురించి నిలెయ్యాలంటే అందరికీ బెరుకు. వారిద్దరూ రైల్వే డాక్టర్స్ కాబట్టి, వారి అవసరం వుంటుంది కదా అని వూరికే వుండేవారు. కాని కుక్కకాటుకు చెప్పుదెబ్బ లాగ ఆవిడ షో చేసినప్పుడు అందరూ తమ కౌంట్ తగ్గించి చెప్పేవారు.

పప్పులు అని ఇంకో extra జోకర్. కట్ చేసి జోకర్ ముక్కని పప్పులు అంటారు. ఇది వచ్చినవారికి అందరూ డబ్బులివ్వాలి. ఒక్కోమారు ఆట show చేసినవారికన్నా వీరికే ఎక్కువ డబ్బులొచ్చేవి. జాగ్రత్తగా ఆడినా ఈ పప్పులు వల్ల అనవసరంగా డబ్బులు పోయేవి. అందుకే మా ఫ్రెండ్స్ సర్కిల్ దీన్ని నిషేధించాం.

పేక ఆడడం కూడ ఒక కళే సుమండీ! 64 కళల్లో ఇది వుందో లేదో నాకు తెలియదుగాని, దీనికి కూడ జ్ఞాపకశక్తి, పరిశీలన, తెలివితేటలు ఎంతో అవసరం. మావారు ఈ ఆటలో ఎదుటివారిని irritate చేసేదానిలో నంబర్ వన్. ప్రతిమారు ముక్కవేయటానికి 5 నిమిషాలు తీసుకోవటమేకాక, పై నుండి వచ్చిన ముక్క అవసరం లేకపోయినా అక్కడ ఇక్కడ సర్దినట్టు నటించి తిరిగి దానిని పారవేస్తారు. నాకు ఒక్కోమారు కోపం వచ్చి, ముఖ్యంగా నాకు life లేనప్పుడు you are a mean person అని తిట్టేస్తాను. ప్రక్కవారికి కలువనీయకుండా అతి జాగ్రత్తగా వేస్తారు ముక్కను. ఒక్కోమారు వారికి కలువరాదని తనకు అవసరమైన ముక్కను కూడ పారవేస్తారు. వారి ముఖంలో అసలు ఏ భావనా కలుగనీయరు. ఆట అయిపోయినా చాలా coolగా show అంటారు మాకులాగ గట్టిగా అరవక.

డబ్బు పెట్టి ఆడేటప్పుడు ఒకరికొకరు సలహా ఇస్తూ ఆడుతుంటారు. drop చేసినవారు ప్రక్కవారి ఆటను వూరికే చూడాలిగాని, సలహాలివ్వ కూడదు. వారు joker పారవేసినా, తప్పు ఆడినా, పైవారు సలహాలిస్తుంటే మిగిలిన ఆటగాళ్ళకు నష్టం. ఇలా పద్ధతి ప్రకారం ఆడితేనే ఆట బాగుంటుంది. నేనెప్పుడు ఆడినా ఇలానే ఆడాలంటాను. strict గా పాటిస్తాను కూడా.

నా సర్కిల్‌లో చాలామంది బిజనెస్ చేసేవారు, అందరూ చదువుకున్న తెలివితేటలుగల allrounders. ఆట, పాట, కుట్లు, అల్లికలు, వంటవార్పు, quiz, debates ఒకటేమిటి వూళ్ళో జరిగే అన్ని కాంపిటిషన్స్‌లో పాల్గొనటమే గాక, prizes కూడా తెచ్చుకుంటారు. అలా అని కిట్టీ పార్టీలతోనే గడుపుతారని అనుకోకండి. చాలా సాంఘికసేవా కర్యక్రమాలలోను, చారిటీ shows లో పాల్గొంటారు.


A passion is forever
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fant
SONA
JEWELLERS
22 kt Gold
Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com

నెలకోమారు 12 మంది లిమిటెడ్ మెంబర్స్ తో 'వర్షిణి' ఏర్పాటు చేసుకున్నాం. ప్రతినెలా ఒకరింట్లో కలుసుకొని, indoor games లో పాల్గొంటాం. 2, 3 games పెట్టుకుంటాం. quiz జనరల్ నాలెడ్జ్‌తో పాటు సరదా ఆటల కాంపిటీషన్ కూడ వుంటుంది. నేను ఇక్కడుండినా ప్రతినెలా ఏ games పెట్టుకున్నారో వివరాలు నాకు తెలుపుతుంటారు, నాకు ఇలాంటివి సరదాఅని.

మా మాటల్లోను ఆటల్లోను T.V. cuurent affairs సినిమా, సాంఘిక బాధ్యత, భద్రత, సమస్యలు, పరిష్కారాలు, jokes... ఒకటేమిటి.... అన్నీ చర్చిస్తాం. మా get together ఒక స్కూలు లాంటిదంటే నమ్మండి. నేను అప్పుడప్పుడు కలుస్తుంటాను కాబట్టి నన్ను గెస్టుగ చూస్తుంటే 'వద్దుబాబూ నేను కూడ మీలో ఒకర్తెను' అంటుంటాను.

5 ఏళ్ళ క్రితం కాబోలు ఈ ఫాండులాక్ కు మా అల్లుడి చెల్లెలు నీల కుటుంబం వచ్చినప్పుడు అందరం రాత్రి భోజనాలు అయ్యాక 9 గంటలకు ice cream సిప్ చేస్తూ కాదుకాదు చప్పరిస్తూ cards ఆడేవాళ్ళం.

బేసిక్ ఒక్కటైనా పల్లుప్రాంతాల్లో వివిధరకాలుగా ఆడుతారు. మన వైపు పెళ్ళిళ్ళు కూడ ఇంతేకదా! ఈ సందర్భంలో ఓ మాట గుర్తుకొస్తున్నది. విజయనగరంలో మా పెద్దమ్మాయి పెళ్ళప్పుడు అయ్యావారు ఏదేదోచెప్పేవారు నేను ఒక్కమాటే చెప్పాను, చూడండి మీకు కావలసినది రెండుమార్లు అడగండి. నేనేమి మాట్లాడకపోతే ముందుకెళ్ళండి అని! పద్ధతులలో తేడా వుండటం వల్ల అన్నీ సాధ్యం కాదుకదా! ఆటపద్ధతి కూడ నేనే చెప్పేదాన్ని 'రైల్వేలో ఇలా ఆడేవాళ్ళం, బళ్ళారిలో ఇలా ఆడేవాళ్ళమని, నీల భర్త మంగరాజుగారు, ఈవిడ ఇప్పుడు boss, ఈవిడ చెప్పినట్టే ఆడాలి' అని సరదాగ అనేవారు.

వీళ్ళంతా ఇక్కడ వారంలో 5 రోజులు యమబిజి అయితే, వారాంతాల్లో పార్టీలు, అసోసియేషన్ పనులు, హిందూటెంపుల్ పనులతో బిజి. ఇక్కడ వీలుకాదు కాబట్టి cruiseకు వెళ్ళినప్పుడు ఆడుకోవచ్చును అనుకున్నా.. అది ఒట్టి ఆశే!

2 ఏళ్ళక్రితం బహామా, మొన్న సమ్మర్ లో అలాస్కా cruise కు వెళ్ళినప్పుడు కుదరనే లేదు.Shipలో తక్కువ entertainments వుంటాయా! ఈ star princess లో మరీ ఎక్కువ వున్నాయి. Alaska cruise 7 రోజుల్లో రెండు మార్లు captain parties పనిపాటు లేదు. పైగా 24 hours buffet లో 4, 5 రకాల vegitarian dishes వున్నందువల్ల శుభంగా తినడం, అది అరగటానికి swimming. అదిరాని వారికి whirlpool లో వేడి నీళ్ళ మసాజ్ చక్కటి exercise కదా.

మేము తీసికెళ్ళిన పుస్తకాలే చదవలేకపోయాం. ఇక లైబ్రరీలో ఏం తీసుకొని చదవగలం? మా మనుమరాలిని తృప్తి పరచటానికి గాను game రూంలో ఓమారు 'clue' ఆడాం. ఈ cruise లో వుండే రెండు థియేటర్స్ లో feature films వేసావారు. Acadamy award వచ్చిన The Beautiful Mind కూడ వేసారు. ice carving, kleenex తో పూలు మొదలైన డెమాన్ స్ట్రేషన్స్ ! మ్యాజిక్, మ్యూజిక్, డాన్స్, కామెడీ ... ఎన్నో ఆకర్షణలు!

రాత్రి అంతా programs వున్నా, నేను, నా మనమరాలు 10 గంటలకంతా మా seperate suites కు చేరుకుని, T.V. లో వచ్చే సినిమాలు చూసి, ఏ అర్ధరాత్రికో పడుకుని, మరురోజు 10 గంటలకు లేచేవారం. Princess Dairy, Legally Blonde, Familyman, Troop Beverly Hills అన్నీ T.V. లో చూశాం.

ఫ్లొరిడానుండి వచ్చిన మరొక మాయ అనే ఇండియన్ అమ్మాయి, మా మనుమరాలు మాయకు మంచి కంపెనీ. ఏవరి keys వాళ్ళకు వుండడం వల్ల ఎవరికివారు విడిగా కావలసిన చోటికి వెళ్ళేవాళ్ళం, ఫలానా టైముకు ఫలాన రెస్టారెంటులో భోజనానికి కలుద్దాం అంటూ.

Skagway నుండి Seaward కు ప్రయాణం చేస్తున్నప్పుడు ship లో నుండి Glacier Bay దృశ్యం కలకాలం నిలిచిపోతుంది. చిన్న పెద్ద icebergs సముద్రపు నీటినిండా పరుచుకున్నది చూడడం అద్భుతంగా వుంది. అసలు సంవత్సరాల తరబడి ఐస్ కరగకుండా ఎలా వుంటుందో! రాత్రిళ్ళు బాల్కనీలో ఒంటరిగా కూర్చొని ప్రశాంతమైన నీటిపై నౌక వెళుతుంటే చూడడం నాకు మహా సరదా!

Ship లో ఆడటం అవలేదు ఫరవాలేదు. Denali నుండి Anchorage వరకు 8 గంటలు రైలు ప్రయాణంలో ఎక్కడికీ వెళ్ళలేం కాబట్టి బాగా టైము వుంటుందనుకున్నా. ఈ ట్రైన్ అనుభవం ఎంతో ఆహ్లాదకరంగావుంది. రెండు లెవెల్స్ లో వున్న ULTRA Super Dome గ్లాస్ కోచేస్‌లో క్రింది లెవెల్ డైనింగ్‌కు, పై లెవెల్లో టేబుల్స్, సోఫాలు! ప్రతి ఫ్యామిలీకి విడిగా వున్నాయి. ఎటుచూసినా అద్దాలు! బయటి ప్రకృతి అందం మాటలలో చెప్పలేనిది. చుట్టూ దూరాన కొండలు, వాటి శిఖరాలపై కొన్నింటికి పద్దమంచు కిరీటంలాగ మెరుస్తుంటే, విశాలమైన పచ్చటి మైదానాలు, గుంపులుగుంపులుగా Pine, Spruce చెట్లు.. ఇదిగో మూస్, అదిగో wolf, bear, అంటూ ఒకరికొకరు చెప్పుకుని చూడటం.. వాటర్‌ఫాల్స్ కొండలగుండా ప్రవహించడం, చాలాచోట్ల నదీజలాలు ప్రవహించడం.. ప్రతి అంగుళం మిస్ కాకుండా చూడటంలో ఆడటానికి సమయమే దొరికిందికాదు.

ఈ సమ్మర్ హాలిడేస్ అంతా మనమరాలితో ఆడుకోటానికి బాగా సమయం దొరికింది. తనతో Gofish, slap jack, UNO లాంటివి ఆడేదాన్ని. మా చిన్నప్పుడు ఒక్కరే ఆడుకొటానికి మా నాగేశ్ మామ గడియారం ఆట నేర్పారు. పైవరుసలో 6, క్రింది వరసలో 6, మధ్యలో ఒకటి వేస్తాం ముక్కలు. అన్ని ముక్కలు పంచితే ఒక్కొక్క దానికి 4 చొప్పున వస్తాయి. ఆఖరుగ వేసే మధ్య ముక్కను త్రిప్పితే ఏనంబరు వస్తే దాని మీదవుంచి, క్రింది ముక్కను తీయాలి. కింగ్ వచ్చినప్పుడు మధ్యలో వుంచాలి. 4 కింగ్స్ వచ్చేస్తే ఆట అయిపోతుంది. తీయని ముక్కలు తక్కువవుంటే మంచిదన్నమాట. ఈ ఆటకు లక్ తప్ప తెలివి అవసరం లేదు. కాని నా 10 ఏళ్ళ మనమరాలు నేర్పిన ఒంటరిగా ఆడుకునే Computer game solitaire కు మాత్రం కొంచం తెలివి వుండాలి. ప్రతి పూట e-mail చూసుకుని, internet లో News Paper చదువుకున్నాక ఓ రెండాకులు Solitaire ఆడుకుంటేగాని తృప్తి అవటం లేదు. ముక్కలన్నీ జత అవుతుంటే భలే సరదాగా వుంటుది ఆట.

నా ఆకుల పురాణం ఇంతటితో ఆపేస్తాను బాబూ! లేకపోతే నన్ను ఆకులా చుట్టి సముద్రంలో పారవేస్తారేమో పాఠకమహాశయులు! ఎందుకొచ్చిన గోల!

*****

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

*Dedicated & Experienced Associates*

## DR. RAVI CHENNAPRAGADA, MD
## &
## DR. GAURANG PATEL, MD

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# TELUGU FINE ARTS SOCIETY (TFAS)
## New Jersey
## FORM TO NOMINATE A CANDIDATE FOR BOARD OF TRUSTEES FOR THE TERM APRIL 2004 – MARCH 2006

Please type or print the information:

| | |
|---|---|
| **Name of the Nominee** | Last Name First Name |
| Address: | |
| | |
| | |
| Telephone: | |
| | |
| **Name of the Proposer** | Last Name First Name |
| Address: | |
| | |
| | |
| Telephone: | |
| Signature & Date: | |
| | |
| **Name of the Seconder** | Last Name First Name |
| Address: | |
| | |
| | |
| Telephone: | |
| Signature & Date: | |
| | |

**I accept the nomination to the TFAS Trustee position. I have been a member in good standing for at least TWO YEARS by November 1, 2003.**

**Signature & Date**

| | |
|---|---|
| | |

**Mail Nominations to:**
The Chairman-Nominating Committee,
Sri Bandaru Raja Rao, 43 Church lane, East Brunswick, NJ 08816, by DECEMBER 1, 2003

**Nominating Committee:**
Sri Venkaiah Dama, Sri Bandaru Raja Rao and Sri Chalikonda Ramakrishna

**Timeline:**
Nov 1, 2003: Secretary to mail eligible members list to Chairman-Nominating Committee.
Dec 1, 2003: Nominations due.
Dec 31, 2003: Mail ballots to members in good standing at least SIX MONTHS as of Nov 1, 2003 if elections are needed.
Jan 31, 2004: Return ballots.
Feb 15, 2004: Announce election results.

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

Attending Pediatrician at:
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ

# BRENTWOOD MORTGAGE COMPANY

ROOSEVELT PLAZA, 2 W NORTHFIELD ROAD, SUITE 204B, LIVINGSTON, NJ 07039

PHONE: (973) 597 0909 Email:brentwoodmtg@att.net FAX (973) 597 0880

**Contact: RANJIT BAROT**

**TAKE ADVANTAGE OF THE LOWEST RATES IN THE LAST 25 YEARS**

NO POINTS-COMPETITIVE RATES FROM NATION'S TOP LENDERS

- PURCHASE & REFINANCE
- 1-4 FAMILY, 2ND & INVESTMENT HOMES, CO-OPS, CONDOS
- REFINANCE WITH or WITHOUT CASH OUT (extra cash in your hands)
- CONSOLIDATE DEBT AT FIXED LOW RATES
- NO INCOME / NO ASSET PLANS
- JUMBO & SUPER JUMBO LOANS
- WE HAVE LIBOR PROGRAM (LOW FLUCTUATING ADJUSTABLE RATE PROGRAM BASED ON LONDON INDEX)

NJ Dept of Banking Licensed Mortgage Broker
MEMBER OF LIVINGSTON AREA CHAMBER OF COMMERCE

# Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి

Invites you for

# DEEPAVALI CELEBRATIONS

On Saturday, November 1, 2003 @ 2 PM,
At East Brunswick High School, 380 Cranbury Rd, East Brunswick, NJ 08816

Donation:
Members $10, Non Members $12, Senior Citizens & Children (5-18) $6
(Children 4 years and under are free)
Cultural Program starts at 2.30 PM and Dinner Begins at 6 PM

Program
**Invocation Dance by Students of Kalanjali School of Dance**
**Mahishasura Samvadha Dance by Neeharika Pendekanti and group**
**ODISSI PERRFORMANCES (Professional Artists from India),**
**Special programs by TLCA and TAGDV Associations and more...**
**Door Raffles**

For further information
Visit TFAS Web Page@ http://www.tfas.net or contact

| | | | |
|---|---|---|---|
| Dr. Satyaveni Rao | (973) 887-6152 | Dr. Srinivasa Rao Kalasapudi | (718) 347-9070 |
| Mrs.Radha Kasinadhuni | (973) 366-2177 | Mr. Anantha Sudhaker Uppala | (732) 906-9460 |
| Mr. Bhanu Chivakula | (732) 767-1955 | Mr. Srikant Lanka | (908) 730-7127 |
| Mr. Subba Rao Pingali | (973) 635-2467 | | |

**Directions:**

1. **From The New Jersey Turnpike:** Take Exit #9, Follow signs for Route 18, South River and East Brunswick. You will go Route 18 South. Look for sign for Cranbury and Cranbury Road (approximately 2-1/2 miles) make turn off of Route 18 immediately after the "Race Way Gas Station". Follow Cranbury Road to the first traffic light and turn left. East Brunswick High School is located at the top of the hill.

2. **From U.S. #1 North And U.S. #1 South:** Same as above.

3. **From Route 18 South**: After you pass the "Colonial Diner", look for signs for Cranbury and Cranbury Road. Turn off on Cranbury Road and make the overpass to the other side of Route 18. Follow Cranbury Road to the first traffic light and turn left into the high school. East Brunswick High School is located at the top of the hill.

4. **From Route 287**: Exit for Highland Park and you will be on River Road. Go 3 miles - make turn at light - says Route 18 South. Go for approximately 6 miles and make turn at Cranbury and Cranbury Road (approximately 2-1/2 miles after N.J. Turnpike). Make turn off of Route 18 immediately after the "Race Way Gas Station". Follow Cranbury Road to the first traffic light and turn left. East Brunswick High School is located at the top of the hill.

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call

**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491

Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

---

Millennium Info Tech

# Millennium Info Tech

**TEL: (609)-750 7120 FAX: (609)-750 1114 http://www.mitiweb.com**

**55 Princeton Hightstown Road, suite 201,Princeton Junction NJ-08550**

**(Easily accessible from Princeton Junction Train Station and Bus station.)**

## GET THE SKILLS NOW FOR A BETTER CAREER TOMORROW

**JOBS JOBS JOBS JOBS JOBS JOBS JOBS**

**Attend the Open house on this Saturday from 10AM to 12 PM.**

**We offer training in:**

Linux/UNIX/SOLARIS Admin.
Microsoft Technologies including .NET.
Oracle DBA.
Data Warehousing.
PeopleSoft.
Networking and other
HOT technologies.

**Classes are forming now and are closing fast. Call us immediately at (609)-750 7120.**

**We are accepting resumes for following positions:**

People Soft CRM developers.
Oracle DBAs.
Cisco Network Engineers.
SIEBEL Developers.
Data warehousing and ETL Developers.
VB/ASP/.NET Web developers with Microsoft Certification.

**Send your resumes to Jobs@mitiweb.com**

With our excellent Fortune 500 company client resources, we provide placement assistance to qualified candidates. We pay top-notch salaries, and we also provide H1-B sponsorship & Green Card processing assistance.

# పంచ కన్యలు

**- గురజాడ సత్యకుమారి**

శ్లో॥ అహల్యా ద్రౌపదీసీతా తారా మందోదరీ తథా ।
పంచకన్యాః స్మరేన్నిత్యం మహాపాతక నాశనం ॥

"అహల్య, ద్రౌపది, సీత, తార, మందోదరి ఈ అయిదుగురు కన్యలను స్మరిస్తే మహా పాతకాలు నశిస్తాయి" అని అర్థం.

"కన్య" అని మనం వాడుకునే అర్థంలో ఆలోచిస్తే వీరు కన్యలు కారు. వివాహితలు. 'కన్య' అంటే 'ఆడది' అని కూడా నిఘంటువులో అర్థం వుంది. అహల్య ఇంద్రుని చేత మోహింపబడి (తాను కూడా ఇంద్రుని మోహించి) భర్తచేత శపించబడిన స్త్రీ. ద్రౌపదికి ఐదుగురు భర్తలు. సీతను రావణుడు ఎత్తుకొని పోగా అగ్ని పరీక్ష చేయబడినప్పటికీ చాకలివానిచేత అపవాదము పొందినది. తార వాలి భార్య, వాలి మరణము తర్వాత సుగ్రీవుని చేరినది. మందోదరి వాలి వలన అంగదుని కనినది. తరవాత రావణుడు ఆమెను చేపట్టాడు. వీరి కథలు పరిశీలిస్తే పతివ్రతలుగా తోచరు. పరిస్థితుల కారణంగానేమి, వారి అసహాయత వల్లనేమి వీరు పతివ్రతల. లక్షణాలు కలవారు కారు. అయిన ప్పటికీ వారిని గొప్పవారిగా వర్ణిస్తూ, వారి స్మరణమే మహాపాతకనాశనం (భగవన్నామస్మరణతో సమానం అన్నమాట) అని చెప్పడానికి కారణం ఏమైవుంటుంది? అని ఆలోచించాలనిపించింది.

## అహల్య:

అహల్యను ఇంద్రుడు మోహించాడు. అహల్య భర్త గౌతముడు తొలి కోడి కూసినప్పుడు నదీ స్నానానికి వెళ్తాడని ఇంద్రుడికి తెలుసు. అందుకని సమయానికై వేచివున్న ఇంద్రుడు చంద్రుడ్ని కోడిరూపంలో వెళ్ళి సమయం కాకుండానే కూయమంటాడు. చంద్రుడు అలాగే చేస్తాడు. గౌతముడు బ్రాహ్మీ ముహూర్తమని తలచి స్నానానికి వెళ్తాడు. సమయానికై వేచివున్న ఇంద్రుడు గౌతముని రూపంలో వచ్చి అహల్యననుభవిస్తాడు. స్నానం చేసి వచ్చిన గౌతముడు విషయం తెలుసుకొని అహల్యను శిలయైపొమ్మని శపిస్తాడు. ఇంద్రుడ్ని మోహానికి కారణమైన రూపాలతో వళ్ళంతా కళ్లు కావాలని శపిస్తాడు. శ్రీరాముడు విశ్వామిత్రునితో వచ్చినప్పుడు అతని పాదస్పర్శతో అహల్య తిరిగి మానవరూపం పొందింది. ఇదీ క్లుప్తంగా అహల్య కథ, కథలోని రహస్యార్థం తెలుసుకోవడానికి ముందు ఈ కథకు సంబంధించినవారి పేర్లను అర్థాలను గమనించాలి.

ఇంద్రుడు - స్వర్గాధిపతి, ఇంద్రియాలలో శ్రేష్ఠుడు.

ఇదం, ద్రః ఇది చూడబడును కనుక ఇంద్రుడు (ఐతరేయ ఉపనిషత్తు వ్యాఖ్యానం By చిన్మయానంద స్వామి) P. 76

దృ = గౌరవించు, దృశ్ = చూడు, ఇంద్ర = ప్రకాశించు (నిఘంటువు)

ఇంద్రియాలను గౌరవించు. ఇంద్రియాలతో విషయాలను అనుభవించు చూడు.

దేవః = స్వయం ప్రకాశం కలవారు.

గోతముడు = ఋషి, గోళి ఇంద్రియాలు, గోపాలుడు = ఇంద్రుడు, శ్రీకృష్ణుడు.

గోతమి = గోతముని భార్య, అహల్య.

హల్య = సాగు చేసిన భూమి, అహల్య = సాగుచేయని భూమి.

సహస్రాక్షః ఇంద్రుడు, విష్ణువు, సహస్రాక్షి = లలితాదేవి.

మనస్సు కారకుడు చంద్రుడు.

"పరోక్ష ప్రియాః దేవాః" దేవతలకు ఏ విషయమైనా పరోక్షంగా చెప్పడం ఇష్టం. ఈవాక్యాన్ని ఆధారం చేసుకొని అందరి కథలను పరిశీలిద్దాం.

పురాణ కథననుసరించి అహల్య బ్రహ్మ యొక్క అపూర్వ సృష్టి. అంతటి చక్కని కన్యను సుగుణవతిని, బ్రహ్మ వరశ్రేష్ఠుడైన గోతమునికి (సంస్కృతం) గౌతముడు (తెలుగు) ఇచ్చి వివాహం చేశాడు. అహల్య కన్య సాగుచేయని భూమిలాంటిది. గోతముడు ఇంద్రియాతీతుడు, సంయమి. అతను తన ఇంద్రియాలను పరమాత్మను తెలుసుకోవడానికి నిమిత్తమైన తపస్సుకు వుపయోగిస్తున్నాడు. ఐహిక విషయాలాతనికి తుచ్ఛమైనవి అహల్య ఇంకా ఫలించని మనస్తత్వం కల అమాయక. ఇచ్చటి జంట అపురూపమని బ్రహ్మ భావించి వుంటాడు. కాని అది వికట రూపం అవుతుందని వారివి వ్యతిరేక మనస్తత్వాలని తెలుసుకోలేదు. ఆమెకు విషయానుభవంపై మోజు కలిగింది. ఇంద్రియ సుఖం ఆశించింది. అదే ఇంద్రుడు ఆమెను మోహించాడనటంలో అర్థం. ఇంద్రియాధిపతి (ఇంద్రుడు మనస్సు (చంద్రుడు) సహాయంతో ఆమె శరీరాన్ని వశపరచుకున్నాడు. ఏదో రకమైనా మనస్సే మూలకారణం. మన్మధుడు మనోజభవుడు. ఆమె భర్తవలె మోక్ష కామి కాదు. కాలేకపోయింది. సామాన్య స్త్రీ.

ప్రతి జీవి యొక్క జన్మ సార్థకత పరమాత్మను తెలుసుకోవడమే నని శాస్త్రాలు చెప్తున్నాయి. అని దృఢంగా నమ్మిన గోతముడు అహల్య విషయ వాంఛను అగీకరించలేకపోయాడు. భార్య తన తపస్సాధనలో సహాయ కారిణి అనుకున్నాడు. ఆధ్యాత్మికంగా ఆలోచించే గోతముడు జడ స్వరూపము, అశాశ్వతమైన సాంసారిక విషయాలను ఇష్ట పడలేకపోయాడు. అహల్య మనస్సును అర్థం చేసుకోలేక పోయాడు. అహల్య కోరిక అజ్ఞానానికి, జడత్వానికి ప్రతీకగా భావించాడు. కనుకనే "నీవు జడంగా, మూర్ఖంగా రాయిలా వుండి పొమ్మని" శపించి తాను తన మార్గం చూసుకున్నాడు. జడభూమిని సాగుచేసి, నీరు పెట్టి విత్తనాలు వేస్తే మంచి పంట పడుతుంది. వదిలివేస్తే అట్లాగే ముళ్ల పొదలతో అడవి మొక్కలతో అరణ్యంలా అనాథలా అయిపోతుంది. గోతముని ఆశ్రమ పరిసరాలు (జీవనం అలాగే తయారయ్యాయి.

గోతముడు అహల్యను తన బోధలతో భగవద్భక్తితో ఆధ్యాత్మిక మార్గంలో పెడితే ఆమె ఆవిధంగా మారేది. లేదా కర్దమమహాముని దేవహూతి కివలె కొంత కాలం విషయ సుఖాలనిచ్చి తర్వాత జ్ఞాన బోధ చేయవలసింది. కశ్యప ప్రజాపతి దితిదేవి కోరిక అసంగతి మైనప్పటికీ తీర్చినట్లుగా ఆమె కోరిక

తీర్చవలసింది. ఆవిధంగా జరగకపోవడం వలన ఆమె దోషం లేదు. కనుక శ్రీరాముడు, "దిక్కు లేనివారికి దేముడే దిక్కు అన్నట్లు ఆమెకు శరణు ఇచ్చి తన పాద స్పర్శతో ఆమెలో చైతన్యాన్ని కలిగించాడు. కాబట్టి అహల్య పూజనీయ.

మనస్సును భగవద్విషయాలవైపు మరలించాలని పెద్దలు చెప్తారు. ఏ సత్కార్యాల వైపైనా లేని మనస్సు వెర్రి తలలు వేసి తనను, తనచుట్టూ వారిని కూడా నశింపచేస్తుంది. మనస్సు రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. జలపాతం లాంటిది. దానికి ఆనకట్టవేస్తే సస్యకేదారాలు పండిస్తుంది. లేదా వెల్లువై గ్రామాలను ముంచి వేస్తుంది. ఆనకట్టలాంటి వారు తల్లి, తండ్రి, గురువు పెద్దలు, సన్మార్గంలో వెళ్లిన జీవికి పెద్దల వాక్కులే శ్రీరామపాదాలవలె శరణు అవుతాయి. ఆమెను అహల్యను తల్లి లాభావించి నమస్కరించాడు శ్రీరాముడు.

ఇంద్రునికి గౌతముని శాపం వల్ల ఒళ్ళంతా కళ్లు అయ్యాయి. అతనికి సహస్రాక్షుడని పేరు, అంటారు. విష్ణుమూర్తికి, లలితాదేవికి కూడా సహస్రాక్షిః, సహస్రాక్షి అని పేర్లు, వారికే శాపం లేదు కదా! రాజులకు చారచక్షువులని పేరు. చారుల ద్వారా విషయాలను తెలుసుకుంటారు. ఆవిధంగా ఇంద్రియాల ద్వారానే మనం అన్ని విషయాలను తెలుసుకుంటాము. బాహ్య విషయ సుఖాలకు ఇంద్రియాలే ఆధారం. జ్ఞాని వాటిని లోపలికి మళ్లించి పరమాత్మను తెలుసుకుంటాడు. లేదా తీవ్రమైన ఆలోచనల ద్వారా ఎన్నో నూతన విషయాలను తెలుసుకుంటాడు. పృథు చక్రవర్తి పరమాత్మను చూసి "నీగురించిన కథలను వినడానికి నాకు వేలకొలది చెవులు కావాలంటాడు." అతనికి ఒళ్లంతా చెవులున్నా యని మనం భావించలేము కదా! అహల్య సాధారణ మనస్తత్వం కల కన్య.

"కార్యేషుదాసీ" అన్నట్లు పతి పరాయణ. మునికి అన్ని సమకూరుస్తూ వుండేది. కాని ఇంద్రియ నిగ్రహం లేక పతి శాపానికి గురి అయిన అబోధ బాలిక.

## ద్రౌపది:

ద్రౌపదిని గురించి ఆలోచించేముందు, ఆమెకు పాంచాలి, కృష్ణ, యాజ్ఞసేని అని ఇంకా పేర్లు వున్నాయని మరచిపోకూడదు.

దృ = వెలిగించు, గర్వించు, పద్ = చూడు, అర్థం చేసుకొను, ప్రవేశించు అని నిఘంటువులో అర్థాలు. వీటిని ఆధారంగా పరిశీలిద్దాము.

సనాతన హైందవ ధర్మం పుట్టిన ప్రతి జీవి యొక్క ధర్మం దైవాన్ని ఆరాధించి, ఆత్మతత్వాన్ని తెలుసుకొని పరమాత్మను చేరడమని చెప్తుంది. ఇదే విషయాన్ని భక్తిని ప్రబోధించే పురాణాలలోనూ, జ్ఞానం బోధించే వుపనిషత్తుల లోనూ పెద్దలు చెప్పారు. "నీవెవరు?" అనే సత్యాన్ని తెలుసుకో". అంటారు రమణ మహర్షి. అలాంటి మహానుభావులు, మహాభారతంలో కూడా ఈ విషయమే పరోక్షంగా బోధించబడింది. ఈ కథ చారిత్రకంగా సత్యమేనా? అనే ఆలోచన వదిలివేస్తే, దైనందిన జీవితంలో మహారాజు మొదలు సామాన్య పౌరుడివరకు, గృహిణి మొదలు పరమహంసవరకు ప్రతివారికి వారి వారి ధర్మాలు బోధించబడ్డాయి.

భారత కథ బ్రహ్మలోకంలో గంగా శంతనుల పతనంతో ప్రారంభమై తిరిగి పాండవుల స్వర్గారోహణంతో ముగిసింది. జీవుడు ఎక్కడి నుంచి వచ్చాడో ఈ లోకానికి, తిరిగి అక్కడికి చేరేవరకు ఈ మహాసంగ్రామం తప్పనిసరి. హిమాలయాలలో స్వచ్ఛమైన హిమం కరిగి బయలుదేరిన గంగ సమతల భూమిపై ఎన్నోవేల మైళ్లు ప్రవహించి మిట్ట పల్లాలు దాటుతూ సముద్రంలో కలిసిపోతుంది. అలాంటిదే జీవన ప్రవాహం.

ద్రౌపదికి ధర్మరాజాదులు ఐదుగురు భర్తలేకాక కర్ణుడు కూడా భర్తయే. కాని అతను కుంతి రహస్యంచేత గుర్తింపబడలేదు. కర్ణుడు కూడా కుంతీ పుత్రుడే. ద్రౌపది జీవుడయితే కర్ణుడు కనిపించకుండా జీవుణ్ని నడిపించే ప్రాణశక్తి. కర్ణుడి యొక్క శౌర్య సాహసాల ఆధారంగానే దుర్యోధనుడు పాండవులతో యుద్ధానికి సన్నద్ధపడ్డాడు. (ఆ విషయం ఇక్కడ అప్రస్తుతం). ధర్మరాజు మృత్యు దేవత సంతానం. భీముడు వాయు పుత్రుడు. అర్జునుడు దేవేంద్ర తనయుడు. నకుల సహదేవులు అశ్వినీ కుమారులవరం. కర్ణుడు కర్మసాక్షి సూర్యుని ప్రసాదం.

ద్రౌపది జీవుడు అయిదుగురు భర్తలు పంచ భూతాలు. జీవోత్పత్తికి ఆధారం, అంతేకాక 5 జ్ఞానేంద్రియాలు 5 కర్మేంద్రియాలు జీవనాధారాలు. అందుకే ఆమె పాంచాలి. ఈ పది ఇంద్రియాల ద్వారా ప్రాపంచిక విషయాలను చూస్తుంది. అర్థం చేసుకుంటుంది. వెలిగిస్తుంది. అనుభవించి గర్విస్తుంది. కాన ద్రౌపది. పరమాత్మ యంశ జీవుడు, కృష్ణుని చెల్లులు కనుక ఆమె "కృష్ణ' ' పరమాత్మ యొక్కడే పురుషుడు జీవులందఱూ స్త్రీలే. ఆమె స్త్రీ.

జీవోత్పత్తికి యజ్ఞము (కృషి) మూలమని ఋషుల విశ్వాసం. ఆమె యజ్ఞ కుండంలో పుట్టిన యాజ్ఞసేని. యజ్ఞమే జీవి ఆధ్యాత్మిక ప్రగతికి సోపానం. జీవి యొక్క ఏ సత్కార్య యజ్ఞానికైనా ధృఢ విశ్వాసం కృషి ఆధారాలు. అదికూడా యజ్ఞమే.

జన్మించిన జీవి ఐహిక సుఖాలను యుక్తంగా అనుభవిస్తు శారీరక బలం ఆత్మబలంతో, కష్టసుఖాలు, జయాపజయాలు, శోకమోహాలనే ద్వంద్వాలను ఎదుర్కొంటూ సమానంగా చూస్తూ ధర్మపథంలో దైవాన్ని ఆరాధిస్తూ ముందుకు సాగాలి. భగవంతుడు కర్ణ రంధ్రం ద్వారా (లీలా కథల రూపంగా కాని ఓంకారం రూపంగా కాని) హృదయంలో ప్రవేశిస్తాడని భాగవతం చెప్తోంది, శ్రవణమే జ్ఞాన సాధనకు ముఖ్యం. శ్రవణం చెడు మార్గంలో జరిగితే అరణ్యాల పాలు కాక తప్పదు. జీవి ప్రగతికి మార్గ దర్శికావల్సిన శ్రవణం (కర్ణుడు) దుస్సాంగత్యం వలన కౌరవుల పక్షం చేరడం వలన పాండవులకు ఇడుములు తప్పలేదు. శ్రీకృష్ణుని అండయే రక్ష. ఇదే ద్రౌపది పాత్ర. సాధారణ జీవి యొక్క ధర్మం తెలియజేసే ఆదర్శమూర్తి.

అర్జునుడు మత్స్య యంత్ర భేదనం చేయడం చేత ద్రౌపది అతనికి భార్య. తల్లి ఆజ్ఞగా అయిదుగురికి భార్య అయింది. జీవి గృహస్థ ధర్మంగా భార్యతో పాలు పంచుకుంటాడు, కాని అతనికి గృహస్థుగా ఇంకా ఎన్నో ధర్మాలు నిర్వర్తించవలసిన అగత్యం వుంది.

ఆధ్యాత్మిక చింతయంటే దైవ చింతనయే కాక మృత్యు భయం లేక పోవడం. ఐహికంగా గృహస్థు ధర్మానికి ఆధ్యాత్మికత సాధనకు కూడా ఆత్మబలం,

శారీరక బలం కూడా కావాలి. అదే భీముడు. కవలలు ద్వంద్వాలకు ప్రతిరూపాలు. నకులుడు అందమైనవాడు సుఖం బాగుంటుంది. సహదేవుడు తెలివైనవాడు. దుష్ప్రఖాన్ని తెలివిగా ఎదుర్కోవాలి. చివరకు మనతోడు ధర్మమే. వీటన్నిటికీ వెనుక దాగివున్న బలం జ్ఞానం, కర్ణుడితో కలిసి 5గురు కాని అర్జునుడితో కలిసి 5గురు కాని వుంటారంటాడు కర్ణుడు తల్లితో. జ్ఞానం కాని ఐహిక సుఖాలు కాని ఏదో వకే మార్గాన్ని ఎన్నుకుంటాడు సాధారణ మానవుడు సూర్యుడు కర్మసాక్షి. కర్ణుడు పాండవులెవరో తెలిసి కూడా దుర్యోధనుడికి వాగ్దానం చేసినందుకు వారి పక్షాన యుద్ధం చేసాడు. నిమిత్తమాత్రుడు "కరణేషు మంత్రీ" అన్నట్లుగా ద్రౌపది పని మంత్రివలె ఎల్లవేళలా భర్తలకు సలహాలిస్తూ వుంటుంది. గొప్ప రాజనీతిజ్ఞురాలు. ధర్మరాజు తనను జూదంలో వోడి పోయి నపుడు, ఆమె సభను అడిగిన ప్రశ్న ఆమె నీతిజ్ఞతకు గీటురాయి. "నన్నోడి తననోడెనా? తననోడినన్నోడెనా?" అని ప్రశ్నిస్తుంది. అశ్వత్థామ తన పిల్లలను చంపితే కూడా క్షమించగల్గిన మాతృదేవత.

భగవదంశంగా జన్మించిన జీవి తన జీవధర్మాలను చక్కగా నిర్వర్తిస్తూ పొరపాటు చేసితే ఆపరమాత్మనే శరణు వేడుతూ, శిక్షను అనుభవిస్తూ ద్రౌపది దుర్యోధనుడిని చూసి నవ్విన కారణంగానే ఆ పొరపాటు అహంకారంగానే భారత కథ నడిచింది. కాని కృష్ణాయని ప్రార్థించిన కారణంగా తిరిగి సరియైన మార్గంలోకి రాగల్గింది). భగవంతునిలో చేరడమే ధర్మం. అన్యథా శరణం నాస్తి అనుకున్నపుడే భగవంతుని సహాయం. జీవి లక్ష్యాన్ని పతివ్రతల లక్షణాలను ధర్మాలను సరిగ్గా నిర్వర్తించిన పాత్ర ద్రౌపది.

## తార:

మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం, ఇవి అంతఃకరణ చతుష్టయం. మనస్సు హనుమంతుడు. అందుకే మనోజవం అని విశేషణం. వాయుపుత్రుడు. బుద్ధి "తార" ముత్యం లాంటివి నక్షత్రం లాగా స్వతః కాంతి కలిగినటువంటిది. "కనుపాప" లాగ చూడటానికి సహాయకారి. (ముత్యం, నక్షత్రం కనుపాప ఇవి తారకు నిఘంటువులోని అర్థాలు).

చిత్తం సుగ్రీవుడు చపలత్వం ఎక్కువ. సూర్య పుత్రుడు కనుక జ్ఞానం వున్నప్పటికీ జాతి సహజమైన అస్థిరత ఎక్కువ. భయస్థుడు. జీవి భగవదంశ చైతన్యంలో భాగం. అయినప్పటికీ అవిద్యచేత అజ్ఞానం చేత చపలత కూడా. హనుమంతుడు, సుగ్రీవుడు ఇద్దరూ జాతి స్వభావం కలవారే కాని హనుమంతుడికి, (సుగ్రీవుడి తండ్రి సూర్యుడు) సూర్యుడు గురువు, విద్య చేత అతని చపలత్వం కొంత తగ్గిందని చెప్పుకోవాలి.

అహంకారం వాలి. ఇంద్రపుత్రుడు, ఇంద్రియ లోలత్వం ఎక్కువ. అందర్నీ గెలవగలనని అహంకారం. రావణుని, దుంధుభిని గెలిచినట్లుగా రాముడ్ని కూడా గెలవగలనని అనుకున్నాడు.

తార నిశ్చయాత్మక బుద్ధి కనుక ఎప్పుడూ అహంకారాన్ని హెచ్చరిస్తూ వుంటుంది. అదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తూ వుంటుంది. వాలిని, సుగ్రీవుడికి రామ సహాయం వుంది. ఎదురించవద్దని చెప్తుంది. వాలి మరణించాడని తెలిసి ప్రజలందరూ భయపడిపారిపోతుంటారు. తార తన దుఃఖాన్ని దిగమ్రింగి ప్రజలతో "మీరు మీ రాజుతో పాటు పోరాడటానికి వెళ్ళారు, ఎన్నో యుద్ధాలు చేశారు, నిర్భయంగా, ఇప్పుడు కూడా ఆ విధంగానే వుండండి. మీకే ప్రమాదం రాదు." అని వారికి ధైర్యం చెప్తుంది. శ్రీరాముని వల్ల తనకు అంగదుడికి కూడా ప్రమాదం అని ప్రజలు చెప్పినప్పటికీ ధైర్యంగా యుద్ధ రంగానికి వెళ్తుంది. వీరుడైన వాలి నిస్సహాయ స్థితి చూసి అధీరురాలై దుఃఖించింది. శ్రీరాముడు ఆమెకు దగ్గరగా వెళ్లగా "నా భర్తను చంపిన ఆయుధంతో నన్ను కూడా చంపు. అది పాపం కాదు. భార్యభర్తలను ఏకం చేసిన పుణ్యం లభిస్తుంది.' ' అని తన కోపాన్ని వెల్లడించింది.జ్ఞాని కనుక, శ్రీరాముడు అవతార మూర్తియని తెలిసి వెంటనే నమస్కరిస్తుంది తార. చతురురాలు పరిస్థితుల నాకళింపు చేసుకొని కావలసిన కార్యం సరిగా జరగేట్లుగా చూసే సామర్థ్యం కల స్త్రీ. సుగ్రీవునికి పట్టాభిషేకం చేసి అంగదుడ్ని యువరాజుగా చేయమని చెప్పిన బుద్ధి జీవి. భర్త ఎంత కోపిష్ఠి అయినా తాను ఎటువంటి క్లిష్ట పరిస్థితులలోనూ ధైర్యాన్ని స్థైర్యాన్ని కోల్పోని ధీర తార.

సుగ్రీవుడు, లక్ష్మణునికి కోపం వచ్చిందని తెలిసి ఎదురు వెళ్లడానికి భయపడితే తారవెళ్ళి లక్ష్మణుడికి సీతాన్వేషణలోని ఆలస్యమును సమర్థించి చెప్తుంది. చపలచిత్తాన్ని పరమాత్మ వైపు మళ్లిస్తుంది. శరణు పొందేట్లు చేస్తుంది. గార్హస్థ్య ధర్మంలో ఇంద్రియ సుఖాలనుభవించినప్పటికీ మనస్సు, జ్ఞానాన్ని తోడు చేసుకొని బుద్ధి పరమాత్మనే ఆశ్రయిస్తుంది. (ఆశ్రయించాలి). మానవుడు ఎంత ఇంద్రియలోలుడైనప్పటికీ జ్ఞానం ఏదో మూల నక్షత్రంలా అరణ్యంలో మార్గం చూపుతుంది. జ్ఞానరూపిణి తార, వాలిక్రోధం సుగ్రీవుడు కామం. ఈ ఇద్దరిలోని బలహీనతలను ఎత్తి చూపిస్తూ వారి హద్దులు గమనించేట్లుగా చేస్తుంది. జీవుడు అహంకారం చేత తప్పులు చేసి నా మనసారా నిశ్చయమైన బుద్ధితో పరమాత్మ శరణుచేరితే తప్పక అనుగ్రహిస్తాడు.

"శయనేషు రంభ" అన్నట్లు కామాన్ని, జ్ఞానాన్ని అహంకారాన్ని చపలత్వానికి అన్నిటికీ ఆనందం కలిగిస్తూనే మేలు చేసేది, హద్దులలో వుంచేది బుద్ధి రూపిణి గృహిణి తార.

ఈ సందర్భంగా శ్రీరామ, శ్రీకృష్ణ అవతారాలను పోల్చి చూద్దాం. వాలి, అర్జునుడు, ఇంద్రపుత్రులు కోరికలు, విషయాలు.

సుగ్రీవుడు, కర్ణుడు, సూర్యపుత్రులు జ్ఞానం

హనుమంతుడు భీముడు వాయుపుత్రులు మనస్సు.

శ్రీరామావతారంలో సుగ్రీవుడికి సహాయం చేసి హనుమంతుని సహకారంతో వాలిని సంహరించాడు.

శ్రీకృష్ణావతారంలో అర్జునుడికి సహాయం చేసి భీముని సహకారంతో కర్ణుడిని చంపించాడు.

ధర్మమార్గంలో విషయాలను లొంగదీసుకొని మనస్సు సహకారంతో జ్ఞానం సంపాదించాలి. నిష్కామ కర్మ మార్గంలో శరీర బలం సహాయంతో విషయాలను గీతాబోధ ద్వారా సన్మార్గంలో పెట్టి జ్ఞానం సంపాదించాలి.

..... Contd.

# మెఱుపులు - వృద్ధి, అభివృద్ధి

ఆచార్య వేమూరి వేంకట రామనాధము, Piscataway, NJ

అక్టోబరు - నవంబరు 2002 'తెలుగుజ్యోతి' సంచిక తెఱవగానే అధ్యక్షురాలి నిశితమైన మాటలు, కి.ర. గారి ముక్తాయింపులు గమనించి, ఒక పాఠశాలాధిపతుల దగ్గరనుండి వచ్చిన ఉత్తరం దీనంగా చూసి, నా మనస్సు అటు ఇటు విహరించటం మొదలయింది. విమర్శింపబడినవారు విద్యలో, ధనార్జనలో ఎంతో వృద్ధిచెందిన - చెందుతున్నవారే. కాని 'అభివృద్ధి' దృష్ట్యా పరిస్థితి యెలా ఉన్నది అన్న ప్రశ్న - నేనుకాదు - ఆ సంచికయే లేవనెత్తుతుంది.

ఈ విషయంపైన - నేరుగా దాని పైననే - ఇక నేను మాటాడను. అది నాలో కొన్ని విమర్శనాత్మకమైన ఊహలను లేపింది అని మాత్రమే మనవిచేస్తూ, ఆ ఊహలపైన ఈ వ్యాసం కేంద్రీకరింపజేస్తాను. నేను అర్థికశాస్త్ర విద్యార్థిని కనుక నా రంగానికి అనుగుణమైన విషయాలు కొన్నింటిని అ-సాంకేతింగా మనవి చేస్తాను.

'వృద్ధి' అనగా పెరుగుదల. ఇంగ్లీషులో 'growth' అంటారు. వంద డాలర్ల సంపాదన 500లకు పెరగటం, ఒక ఉదాహరణ. 'అభివృద్ధి' అనగా వ్యవస్థాత్మకంగా ఆ పెరుగుదల ఎలా ఉన్నది అన్న సమస్య. దీనిని 'development' అనవచ్చును. (ఏ రంగంలోనైనా వృద్ధికి అభివృద్ధికి వ్యత్యాసం ఉండవచ్చునని బుద్ధిసంపన్నులైన పాఠకులకు చెప్పనక్కఱలేదు.)

ఈ వ్యత్యాసం గుఱించి కొంతగా అర్థికరంగ భూమికలో ప్రస్తావిస్తాను.

మొదట: సమగ్రస్థాయిలో, వృద్ధి అనగా దేశపు ఆదాయం (national income) పెరగటం ప్రభుత్వం సాధారణంగా వచ్చేయేడు పెరుగుదల 5% లేక 6% ఉంటుంది అంటూ అంచనాలు వేస్తారే, ఇవి వృద్ధికి చెందినవి.

అలాగే, ఫలానా పరిశ్రమ 'ఇంతగా' వృద్ధి చెందుతుంది, లేక, ఎగుమతులు 'ఇంతగా' పెరుగుతాయి, అని సూచించటం కూడ వృద్ధిని సూచించటమే.

మఱొక ఉదాహరణ: పెట్టుబడి 'యింతగా' పెరుగుతుంది, లేక విదేశపు పెట్టుబడులు 'ఇంతగా' పెరుగుతాయి, అనటం కూడ వృద్ధిని సూచించే అభిప్రాయాలే.

ఇక అభివృద్ధికి సంబంధించిన అంశాలు సూక్ష్మంగా పరిశీలించుదాం. పెరుగుతున్న జాతీయాదాయం ఎలా ప్రజలలో, ప్రజావర్గాలలో విభజింపబడుతున్నది, అన్నది ఒక ప్రధాన ప్రశ్న. వెనుకటి రోజులలో ఒక హాస్యవాక్యం ఉండేది. నైజాంది. నాది కలిసి 1,000 కోట్ల రూపాయలు, మా సగటు ఆదాయం 500 కోట్లు అని. ఇది లెక్కల ప్రకారం నిజమే. కాని అందులో నా భాగం 'సున్న'చ 1000 కోట్లు ఆయనవే! దేశీయాదాయ విభజన - అలాగే దేశంలోగల ఆస్తుల పంపకము ఎలా ఉన్నది అన్నది ప్రముఖమైన ప్రశ్న. దీనిమీద ప్రజల సౌఖ్యం, ప్రజల అర్థిక పారస్పర్యం ఆధారపడి ఉంటాయి.

మఱొక సంబంధిత విషయం. సమగ్రపరిణామమెలా ఉన్నా, పేదతనం అనుభవిస్తున్నవారి సంఖ్య - దేశం జనాభాలో వారి నిష్పత్తి - ఎలా ఉన్నది అన్నదొక ప్రధాన ప్రశ్న. ఇది ప్రజా జీవినసరణిని గూర్చిన ముఖ్యవిషయమే కాక, క్రమంగా ఇది రాజకీయపరిణామాలను కలిగిస్తుంది. క్రిందటి దశాబ్దాలుగా ఈ నిష్పత్తి దాదాపు ఒకే తీరున ఉన్నట్లయితే, ఆ దేశంలోని నిక్కమైన 'అభివృద్ధి'కి అదొక చెంపపెట్టు, సాంఖ్యసంఖ్యల పరంగా 'వృద్ధి' ఎంతఉన్నా!

పెట్టుబడులను గురించి ఆలోచించుదాం. ఈ మొత్తాలు వృద్ధి చెందటం మంచిదేగాని, నిజమైన అభివృద్ధిని గుఱించి చర్చించేప్పుడు కొన్ని ప్రశ్నలు రేకెత్తుతాయి: ఆ పెట్టుబడులలో ఎక్కువ భాగం ఏ ప్రదేశాలలో (నే) పెట్టుబడుతున్నాయి? ఇది ఉద్యోగలభ్యతకు సంబంధించిన ముఖ్యప్రశ్న. అవి యే విధమైన రంగాలలోకి ఎక్కువగా వెడుతున్నాయి? ఈ ప్రశ్న ఎందుకు ముఖ్యమంటే, కొన్ని రంగాలలో అయితే ఉద్యోగుల సంఖ్య చాల తక్కువగా ఉంటుంది. వ్యవసాయం, చిన్న పరిశ్రమలలో పెట్టుబడులెంతగా పెరుగుతున్నాయి? ఇందులో అవి పెరిగినకొలది బీదవారికి ఆదాయాలు పెరుగుతాయి; పల్లెటూళ్ళలో దీపం వెలుగుతుంది; పల్లెజనం వ్యర్థంగా పట్టణాలలోకి పరుగెత్తి తమ జీవనం, అక్కడి జీవితసరణి కష్టాల పాలుచేసుకోకుండా ఉండగల్గుతారు. మఱొక ప్రశ్న: వృద్ధిచెందే పెట్టుబడులు ఎవరినుండి వస్తున్నాయి? దేశస్థులనుండియా, విదేశస్థులనుండియా? పెట్టుబడి ఎక్కువవటం వృద్ధి సూచకమేకాని, దేశ-విదేశ నిష్పత్తి అభివృద్ధి సూచకం. ఇక్కడ ఒక చిన్న అంశం విస్మరించకూడదు: ఈ నిష్పత్తి యొక్క ఉపయోగం విదేశీ పెట్టుబడులను తగ్గించవలెనని చెప్పటానికి కాదు; వాటి అవసరం ఎంతగానో ఉంటుంది; కాని వాటిని సరిగా నిర్వహించవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం వాటిని తరిమివేయకుండా మచ్చికచేయవలసిన అవసరం ఉన్నదని, ఇక్కడ నా భావన. చూశారా, వృద్ధికి, అభివృద్ధికి గల తారతమ్యం!

వృద్ధి - అర్థికదృష్ట్యా - సేకరించటం అవసరమే కాక, అభివృద్ధితో పోల్చి చూస్తే ఎక్కువ సుకరం, వృద్ధి తేలిక అని, ఆకాశంమీద నుండి ఊడిపడుతుంది అని, కాదు. అది సేకరించటం కష్టసాధ్యమే; కాని, దానికన్న అభివృద్ధిని సేకరించటం ఎంతో కష్టంతో కూడిన పని.

ఇది పూర్తిగా అర్థం చేసుకోవాలంటే అభివృద్ధికి అన్న ధ్యేయంలో ఇమిడియున్న కొన్ని అంశాలను - కొన్ని మాత్రమే పరిశీలించుదాం.

ఒకటి - అతి ముఖ్యమైనది - వృద్ధి దేశప్రజలో, వివిధ రాష్ట్రాలలో, వివిధ వర్గాలలో - ఎలా అనుభవించబడుతున్నది? ఈనాడు ఇండియాలో జీతాలు లక్షలమీద ఉన్నాయి అన్న నుడిని ఈ ప్రశ్నాపరంగా మనం అర్థం చేసుకోవాలి.

రెండు: వృద్ధి కనిపిస్తున్నా, ప్రజావర్గాలలో అక్షరాస్యత, ఆరోగ్యము ఎలా ఉన్నాయి? ఇండియాలోని పెద్ద పట్టణాలలోనే ప్రభుత్వ ఆసుపత్రులకు పోయిచూస్తే తెలుస్తుంది, ధనము, పదవిలేని సాధారణ ప్రజ గతి! ఇక పల్లెల సంగతి చెప్పనక్కఱలేదు. చదువు విషయమా - ఇక్కడ చూడంఇడి ఎలిమెంటరీ స్కూలు అయినా ఎలా ఉంటుందో, ఎంత విశాలావరణ కలిగి ఉంటుందో, ఎంతగా గ్రంథాలయ వసతులు కలిగి ఉంటుందో - ఇండియాలో పెద్ద పట్టణాలలోనే ఒకటి రెండు ఫ్లాట్లలో 'పి.జి. కాలేజీలు' ఉన్నాయి! మఱొకమాట, ప్రొద్దున మొదలు రాత్రివఱకు బాలబాలికలు 'ట్యూషన్ల' లో క్రుంగిపోతున్నారీరోజులలో. ఒక కారణం ఆ ట్యూషన్ పంతుళ్ళే స్కూలులో చెప్పరు. ఇంటికి రప్పించుకుంటారు. లెక్కకు మన

స్కూళ్ళ సంఖ్య, పిల్లల సంఖ్య పెరుగుతున్నది కాని, చదువుమాట? పైగా, ఉపాధ్యాయులు లేక ఖాళీగా ఉన్న స్థానాలెన్నో - స్కూలునుండి యూనివర్శిటీ దాగా! వృద్ధికి, అభివృద్ధికి, ఇక్కడ చక్కని భేదవ్యాఖ్యానం దొరుకుతుంది.

మూడు: 'వృద్ధి' క్రమంగా పైసలపరంగా ఎంచబడుతున్నది. ధనం దేనికి అన్న ప్రశ్న వెనుకపడుతోంది. దీనికి అనేక విధాలైన సాత్త్విక సమాధానాలీయవచ్చును. అవన్నీ అలా ఉంచి, కనీసం సంఘం యొక్క క్షేమానికి, సంఘంలో క్రమజీవనం పెరగడానికి, మానవుని ప్రవర్తనలో కొంతవఱకైనా విశ్వసనీయత అన్న దైవికగుణం, వర్ధిల్లటానికి, చట్టం క్రింద అంఱను సమానంగా పరిగణించే పరిస్థితి కలుగజేయటానికి, ఆర్థిక వృద్ధి నాఱుపోయాలి, లేదా తీర్థానికి తీర్థమే, ప్రసాదానికి ప్రసాదమే అన్నట్లు అవుతుంది. ఈ విధమైన మానవతా లక్షణాలను క్రోడీకరిస్తూ యు.యస్.డి.పి వారు ప్రతియేటా మానవతాభివృద్ధి నివేదికను తయారుచేస్తూ ఉన్నారు (Human Development Report) అందులో అక్షరాస్యత, విద్య, గృహసౌభాగ్యం మొదలయిన అనేక సూచికలను చేర్చి, వాటి సగటు విలువను కట్టి ఒక్కొక్క దేశానికి ప్రపంచంలో గల స్థానం సూచిస్తూ ఉంటారు. ఈ సూచికలను జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. వృద్ధి కలుగుతున్నదన్న ఆనందంతో వీటిలోని అంతర్గతభావాన్ని తృణీకరించకూడదు, కేవలం వృద్ధిని బట్టి, అనగా వ్యక్తిగత ఆదాయాన్ని బట్టి మనకు తోచే అభిప్రాయాలకివి అంకురంగా ఉంటాయి.

ముగింపులో ఒకమాట. ఒక సంఘం యొక్క వృద్ధి మట్టం బట్టి, కొన్ని కొన్ని సమయాలలో వృద్ధి మీదనే ఎక్కువగా కేంద్రీకరించవలసి ఉంటుంది. క్రమంగా ఆర్థికవృద్ధి యొక్క ఫలితాలు విశదమవుతున్నకొలది, దానికి, అభివృద్ధికి గల పరస్పర సంబంధాలు ఆళోచించక తప్పదు. ఇవి దక్షతతో నిర్వహించవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉంటుంది. వృద్ధివల్ల లభ్యమయ్యే ఆదాయంతోనే అభివృద్ధికి దోహదమిచ్చే వ్యయాలకు ఎక్కువ అవకాశం కలుగుతుంది. నిజానికి అభివృద్ధికి గాను - ఉదాహరణ, విద్య, గృహములు, ఆరోగ్యము, శిశుసంరక్షణ, మహిళాభ్యుదయమం - కావలసిన పెట్టుబడులు ఎలా సంభవమవుతాయి, వృద్ధిలేనిదే? మానవజీవితానికి అతి ప్రాథమికమైన నీటివసతులు. ఈ రెంటికి సవ్యమైన తులనం కూర్చటం మీదనే ప్రభుత్వం యొక్క నైపుణ్యం ఆధారపడిఉంటుంది.

ఇంకొక విషయం. వృద్ధికి ఆటంకం కల్గకుండా ఎన్నో పరిస్థితులలో సాధ్యమే. ఒక విధంగా చూస్తే, వృద్ధి న్నది రాజకీయంగా ప్రముఖమైన పాచిక. విదేశీ పెట్టుబడులను ఆకర్షించగల గాలిపటం. కాని క్రమంగా రాజకీయనాయకులు ప్రజల అభివృద్ధిని కూర్చే కార్యక్రమాలను చేపట్టవలసియుంటుంది. లేదా, అశాంతి, అసౌఖ్యం అగ్నిపర్వతంలాగా గురుగురులాడుతూనే ఉంటాయి.

ఎక్కడ మొదలుపెట్టి ఎక్కడ తేలానో? మన అధ్యక్షురాలికి, కి.ర.కు శుభాకాంక్షలు.

oooooooooo

## సారస్వత సమూహము: నివేదిక

జూలై 22,2003 న పిస్కాటవే లైబ్రెరీలో జరిగిన సారస్వత సమూహం సభ - మన ఆనవాయితీ ప్రకారం శ్రీమతి సుప్రభగారి సరస్వతీస్తవతుల్యమైన పద్యపఠనంతో ప్రారంభమయింది. శ్రీసచ్చిదానంద గణపతి పరంగా వారు రచించిన పద్యాలు కూడా చదివారు. శ్రీ ఏడెం మస్తాన్ రెడ్డి గారు వివిధ విషయాలపైన తాము వ్రాసిన పద్యాలను - ముఖ్యంగా కంద పద్యాలను వినిపించారు. ఇవి తామీమధ్య నిరంతరం వ్రాస్తున్న పద్య గుచ్ఛం లోనివి. తరవాత - ఆచార్య వేమూరి వేంకట రామనాధం "వాణీ" అన్న శీర్షిక కింద కవితా స్వరూపం గురించి ముచ్చటించారు. " ఆకలిపోరు" అన్న దీర్ఘవృత్త ఖండిక నొకటి వినిపించారు. అది ఆఫ్రికాలో కొందరి ఆకలి బాధను ఇతివృత్తంగా చేసి వ్రాయబడినా, సాధారణంగా దార్రిద్యంతో - ఆకలితో, బాధపడే ఏ దేశప్రజలకైనా చెందుతుంది. చర్చలో కొందరు సూచించారు: ఇలాంటి ఖండికలు తగిన చిత్రరూపాలతో సహా ప్రచురించితే ప్రజలపై కొంత ప్రభావం ఉంటుంది అన్నారు. ఈ రచయిత యొద్దనున్న "వీధి బస" "రోజు కూలీ సంత" వంటి మిగతా ఖండికలను కూడ కూర్చి, ఈవిధమైన ప్రచురణ ప్రక్రియ చేయవచ్చునా అనే ప్రశ్న లోతుగా పరిశీలించాలి, అన్న అభిప్రాయం తెల్లమయింది. శ్రీ కృష్ణకిషోర్ ధారా "ఇదీ కల్పవృక్షం"అన్న ప్రసిద్ధ సమీక్షాగ్రంధం గూర్చి పరిశీలనాత్మకంగా సూక్ష్మవ్యాసం వినిపించారు. తాను "కారుకూతలు" అని వ్రాయ మొదలెట్టిన వ్యాససంచయంలో మరొకటి చదివారు. శ్రీ కలశపూడి శ్రీనివాసరావు గారు "ఆర్భుద" పైన "హాసం" పత్రికలో ప్రచురించిన ఒక చక్కని వ్యంగ్యవ్యాసం చదివారు. పరిహాసానికి దిగని వ్యంగ్య రచనలను గూర్చిన అభిప్రాయాలు సభికులు వెలువరించారు.

ఈ సభకు విశిష్ఠ అతిథిగా విచ్చేసిన శ్రీ మతి ఓల్గాగారు "సారా జాఫర్ తీ" అన్న కథ చదివి వినిపించారు. హిందూముస్లిం సమస్యకు చెందిన ఇతివృత్తం ఇందులోఉంది. సభికుల చర్చలలో, సాంఘిక సమస్యను ప్రతిబింబించే కథల్లో "కథాత్వం" ఎంతవరకు ఉండాలి, "ఉద్యమత్వం" ఎంతవరకు - ఎలా - ఉండాలి, అన్న విషయాలు చర్చించారు. తెలుగు కళాసమితి అధ్యక్షురాలు శ్రీమతి సత్యవేణి రావుగారు తమ అభిప్రాయాలు - స్థానిక నేపథ్యంలో కూడ - వెలువరించారు. ఈ చర్చలో శ్రీఅనంత సుధాకర్ గారు, శ్రీ చోడవరపు ప్రసాద్ గారు తమ తమ అభిప్రాయాలు సూచించారు. సూక్ష్మంగా, కథలో సాహిత్యగుణం ఎంతవరకు ఎలా నిర్వహింపబడాలి - కేవలం వ్యాసతుల్యం కాకుండా - అన్న అంశం చర్చించారు. ఇండియా నుండి ప్రయాణం మీద వచ్చిన ప్రసిధ రచయిత్రి ఓల్గా గారికి ప్రత్యేక అభివందనాలు సభికులు అందించారు.

- వేమూరి వేంకటరామనాధం

## All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

1948  2003

**Sri. Krishna S. Vemuri**, passed away in his sleep on July 11th, 2003 due to Heart attack.

Sri Krishna Vemuri, was born at Waltair, Andhra Pradesh, India, to proud parents Srimathi Chandravathi and Professor Vemuri Venkata Ramanadham in 1948. Krishna has a Masters Degree from St. John's University in NY and another Masters from Osmania University. He has been a Software Consultant for over 20 years and worked for and consulted with AT&T, Bell Labs, Bellcore, Telecordia, Johnson & Johnson etc.

Krishna was an active member of the TFAS and worked as its treasurer in the past. He was also involved in several community activities. He is an artist and loves photography very much. Mr. Vemuri was an avid photographer and an impressive painter. His line drawings won acclaim by very many connoisseurs of art. He has organized and coordinated many art shows and exhibitions. He was the Co-chairperson of the Arts committee in the First World Telugu Conference held in Long Island, New York in 1993. His photographs are exemplary in detail and creativity. He designed the cover page for the Souvenir, "Surabhi" published by the 13th TANA Conference, 2001 in Philadelphia, PA.

Krishna leaves behind his wife Dr. Sujatha, daughter Meghna, father Prof. V.V. Ramanadham, sister Leela and brother Dr. Sasanka and may other relatives, friends and well wishers. We all wish him to find peace in the divine abode of the Supreme Being. We also offer our sympathy to the bereaved family.

## శ్రీ కృష్ణ వేమూరికి నివాళుల

ఎన్నో నాళ్ళుగ తెలిసిన నేస్తం
ఎన్నో అడుగులు నడిచిన నేస్తం
ఎన్నో చేతల కలిసిన నేస్తం
ఎన్నో ఊసులు తెలిపిన నేస్తం
సూచన లేక మాటలే లేక
తిరిగి రాలేని దూరతీరాలకు
ఎవరికి తెలియని పరలోకాలకు
మరలి వెళ్ళావా? మమ్మల్నొదలి వెళ్ళిపోయావా?
నీవెపుడు సంఘజీవివే
యెల్లెడల మెలిగే ప్రాణివి
పలువురి స్నేహం కోరిన వాడివి
పదుగురి యెదలో నిలిచిన వాడివి
చేతిలో కుంచె గీచిన చిత్రం
విచిత్ర రీతుల తెలిపెను భావం
భుజమున కెమెరా తీసే ఛాయలు
పరిణతినొందిన అపూర్వ గాథలు
నీవులేని మేము బీటబారిన భూములం
నీవులేని మేము జతలేని బిడారులం
ఏనాడైనా నీ తోడును మరువక
ఏనాడైనా నీ జాడను అంటుక
తిరిగే మానవమాత్రులం
జీవించే నరులం, పామరులం
నీవేమో నీ నవలోకంలో
మాకోసం పరితపించక
మరెన్నొ క్రియలతో
ప్రక్రియలను నెరపాలని
సుజాత మేఘన రామనాధంలు
శశాంకలీలలు, ప్రభ రఘునాథులు
శ్యామసుందరులు, ఉషః శ్రీ నాథులు
ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నాము
అర్థిస్తున్నాము, ఆరాధిస్తున్నాము

**– కిడాంబి రఘునాథ్, జూలై 22, 2003**
**పిస్కాటవే, న్యూజెర్సీ, ఉత్తర అమెరికా**

## కీ॥ శే॥ వేమూరి శివరామకృష్ణ గారి సంస్మృతి

కెలాసే నిత్య సంవాసం శివ సాయుజ్య మాప్నుయాత్ ।
యేశశ్శేషి చ వేమూరి వంశః కృష్ణో మహా యశాః ॥

జగతి వేమూరి వంశాన జనన మంది
కీర్తిశేషుని శివరామకృష్ణవర్యు
చిత్ర కారుని సౌజన్యు విచిత్ర కర్ము
డాదిదేవుండు ఇచ్చుట నాత్మశాంతి ।

ముప్పిట కాలకింకరులు ముందుగ నేల వచ్చిరో ? యీ
తప్పుడు కాలమందు గుణధన్యులు పిన్నలు నిన్నువంటి వా
రెప్పగిది మనంగలరు ? హేయపు గృత్యములాచరించు చో
దప్పక నీకునుం గలుగదా ? చిరమాయువు కృష్ణ ! యిద్ధరిన్ ।

పోయిన నింక నిన్ను దలబోసిన లాభము లేదు నీదు స్వ
ల్పాయువు పిన్నపెద్దలకు నట్టి విధమ్ముల నొజ్జయె యశః
శ్రీయును ధన్యమయ్యె నిను జెప్పి మరొక్కని జెప్పరాదు శ్వ
శ్రేయసమబ్బుగాక కడు చిన్మయమూర్తికి నీదు కీర్తికిన్ ।

ఓమ్ అగ్నే! నయ సుపథారాయే అస్మాన్విశ్వాని దేవ వయునాని విద్వాన్
యుయోధ్యస్మజ్జుహురాణమేనో భూయిష్ఠాంతే నమ ఉక్తిం విధేమ ॥
(ఈ.ఉ.)

**- బ్రహ్మశ్రీ కాశీనాథుని మహేశ్వర ప్రసాదః**



**State Of The Art Technology**
*for*
**State Of The Art Dentistry**

Cosmetic & General Dentistry
For The Family

- ✓ **Digital X-Rays:** Faster, Safer & 90% Less Radiation
- ✓ **Digital Intraoral Imaging:** Increased Quality And Clarity
- ✓ **Computerized ShadeScan Imaging:** Precision Color-Matching of Crowns & Veneers With More Accurate And Consistent Results
- ✓ **ZOOM In-Office Teeth Whitening:** Look Your Brightest In Just 1 Visit!
- ✓ **Rotary ProSystem Endodontics:** Root Canal Therapy More Precisely & Quickly

Specializing In The Latest Cosmetic Techniques
Also Available On Premises:
Periodontics, Periodontal Surgery, Prosthetics And Implant Dentistry

**The Advanced Technology, Along With Our Impeccable Attention To Detail And Quality Of Care, Provide More Accurate And Consistent Treatment. The Result? Less Chair Time And Greater Satisfaction For Our Patients!**

**(908) 725 - 0200**

**Rajeev Upadya, D.M.D.**
Member of the American Academy of Cosmetic Dentistry

31 North Doughty Avenue, Somerville, NJ 08876



SUJATHA SHANKAR M.D., F.A.A.P.
Infants, Children, and Adolescents

**77 Brunswick Woods Drive**
**East Brunswick, NJ 08816**
**732 238 6644(Tel)**
**732 238 6550(Fax)**

*We Welcome Prospective Parents for Prenatal Meeting*

*****Board Certified Pediatrician*****
*****Major Insurances Accepted*****
*****Multilingual Staff*****
*****Affiliated with RWJUH, St. Peter's Hosp, JFK Med Ctr*****

**Morning/Evening/Weekend Appointments Available**

ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, న్యూజెర్సీ తెలుగు కళా సమితి, రాజాలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 1997 కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# ఎదకుటిచూపు

- కె.బి. లక్ష్మి

ఘళ ఘళార్భటులు లేని వర్షం!

సగ్గుబియ్యం గంజితో ఫెళఫెళలాడే కాటన్ చీర పెరుగన్నంలా అయిపోయింది. 'అబ్బా! మళ్లీ ఉతకడం, గంజిపెట్టడం, ముడత ల్లేకుండా ఆరేయడం! ఇస్త్రీకి మూడ్రూపాయలు ఇవ్వడం....ఛ! ఓ సీజనూ లేదూ, పాడూ లేదు. ఇట్టే ఎండ, అట్టే వాన! ఏది ఎప్పుడొస్తుందో తెలీదు....! విసుక్కున్నాడు.

నా స్వగతంలోని ఆఖరి వాక్యం విన్న పక్కావిడ "వచ్చేయాలండీ! ఈ పాటికి వచ్చేస్తూ వుండాలి లేడీస్ స్పెషల్" అంది బస్ కోసం మెడసారించి.

పర్మిషన్ లేకుండా నా స్వగతంలోకి ప్రవేశించినా సమయోచిత సమాచారం అందించినందుకూ ఆవిణ్ణి క్షమించేశాను.

లేడీస్ స్పెషల్ ఆగింది. ఆత్రుతగా అడుగు ముందుకి వేశాను. అప్పటిదాకా గమనించనే లేదు బస్టాపులో అంతమంది లేడీస్ ఉన్నారని! నా ప్రమేయం లేకుండానే ధనామని బస్ లోకి వచ్చి పడ్డాను. కిందపడే అవకాశం లేకుండా బస్సంతా కిటకిట!

"హమ్మయ్య! 'పదండి ముందుకు, పదండి తోసుకు పోదాం పోదాం బస్సుల్లోకి'" అని బాగానే వంట బట్టించుకున్నారు 'బిలబిలాక్షులు' అని నిట్టూర్చాను.

లేడీస్ స్పెషల్స్‌లో స్పెషాలిటీ డ్రైవరు, కండక్టరు పురుషులై వుండడం, అందులో ప్రయాణిస్తున్న ఏ మహిళా పాసింజర్నీ 'కాస [illegible]గండి' అనడానికి వీల్లేదు. పొరపాటున [illegible]లాంటి వాళ్లెవరయినా రిక్వెస్టింగా అడి[illegible] భస్మం అయ్యేలా చూస్తారే గాని [illegible] కూడా కదలరు. రెగ్యులర్‌గా వెళ్లే వాళ్ల యితే ఇంక బస్సంతా వాళ్లదే నన్నంత ధీమా! నిద్రలో జోగే వాళ్లు, మాగజైన్లు [illegible] పూలు కట్టుకునే వాళ్లు....వాళ్లందర్నీ తేరిపార చూసే లోపల నేను దిగే స్టేజి వచ్చింది. నా పరిస్థితి పద్మ వ్యూహంలోని అభిమన్యుడే అయింది. ఎలాగోలా శ్రీకృష్ణపరమాత్ముడిలాంటి కండక్టరు సాయంతో బైటపడ్డాను. వర్షం వెలిసింది. నన్ను నేనోసారి పైనించి కిందిదాకా చూసుకున్నాను. ఉండ చుట్టేసిన ఉలిపిరి కాయితంలా ఉన్నాను. నడుస్తూ నడుస్తూ దార్లో కూరలు, పళ్లు, పూలు కొనుక్కుని ఇల్లు చేరాను.

టీపాయినిండి కిందికి పొంగిపొర్లుతు ఫేను గాలికి రెక్కలు ఎగరేస్తున్నాయి పేపర్లు. సోఫామీద కుషన్లు అస్తవ్యస్తంగా పడున్నాయి. ఇక ఇతర పుస్తకాలు, బొమ్మలు, గ్లాసులు, చెంచాలు, ప్లేట్లు, ఖాళీ అయిన మంచి నీళ్ల సీసాలు, తత్తుల్యమైన వస్తు సామాగ్రి యావత్తూ నేల చాలక టీవీ, ఫ్రిజ్, కుర్చీలు, సోఫాలు సమస్తాన్నీ ఆక్రమించి ఏ మార్కెట్ లోనూ పోల్చలేనంత డిజార్డర్లీగా పడి ఉంది. పిల్లలిద్దరూ మురికి మొహాలేసుకుని ఓ పక్క, టీవీ చూస్తూ, ఇంకో పక్క హోంవర్క్ వెలగబెడ్తూ...మధ్యమధ్య కచులాడుకుంటూ వున్నారు. ఇదీ గుమ్మంలో అడుగుపెట్టగానే ప్రత్యక్షమైన సుందర దృశ్యం.

తలుపు గడియతీస్తే నా [illegible] సరిగా చూడనైనా చూడకుండా వెళ్లి దివాన్ మీద ధబ్బున కూర్చుని పేపర్ చే[illegible]కి తీసుకున్న తాళికట్టిన నా భర్త పురుషోత్తమరావుగారిని చూడగానే నారి పొడవునా ఏవేవో ఆలోచిస్తూ తుళ్లిపడుతున్న మనసు తోకతొక్కిన పాములా బుస్ మంది. చేతిలోని మల్లెపూల పొట్లాం విసురుగా వెళ్లి డైనింగ్ టేబుల్ మీద పడింది. ఈ పిల్లపిశాచాల్నుండి, ఈ మొగుడు రాక్షసుణ్ణించీ "దేవుడా! రక్షించు నన్ను! నా జీవితం న్నీ"అని ఆక్రోశించింది కన్నీటి పుట్ట అయిన నా హృదయం!

రోజంతా ఆఫీసులో పని చేసివస్తే నాకేం ప్రత్యేక ట్రీట్ ఇవ్వక్కర్లేదు. కనీసం పొద్దున్న కష్టపడి సర్దిన వస్తువులు ఎక్కడివి అక్కడుంచి వాళ్ల పని వాళ్లు చేసుకుంటే చాలు! ఆహా! అలావుంటే ఎలా? "ఇల్లంటే మనుషులు కాదోయ్! ఇల్లంటే వస్తువులోయ్!" అని ప్రతినిత్యం నినదిస్తూ, నిరూపిస్తూఉంటారు. ప్చ్!అదృష్టం బావుండి ఏదో కాస్త సెవన్డేస్ హ్యామరుండి వారంతా ఆయనకీ, నాకూ విడివిడి రోజుల్లో శెలవులు. గనక సరిపోతోంది. అదే ఒకేరోజు అయ్యుంటేనా! రోజంతా మ్యుగ్గురితో వేగలేక ఏనాడో, 'పెళ్లీ గిళ్లీ బందోబస్తులన్నీ ఛట్ ఫట్ మనితెంచి....మనసు తిరగబడుతోంది. మౌనంగా వంటింట్లోకి నడవబోతుంటే కాలింగ్ బెల్ మోగింది. వెళ్లి తీద్దామనుకుని అతగాడేం చేస్తాడోనని చూశాను. పడక్కుర్చీ స్థానే కొత్తగా వచ్చిన దివాన్ మీద చుట్టు రకరకాల భక్తి, వైరాగ్య గ్రంథాలతో సహా పలు ఆధునిక ఆంగ్లాంధ్ర పత్రికలను పరుచుకుని అవన్నీ ఏకకాలంలో చదవనవ్వుడు పక్కన ఎందుకు? గుండెల మీద పేపరు జీర్ణించుకుని, రిమోట్ కంట్రోలర్ ధారియై కూడా కంట్రోల్ [illegible] ఓ క్షణం టీవి, మరుక్షణం నిద్రగా [illegible] పిల్లల [illegible] చూడగానే ఒళ్లు మండి [illegible] కుదువు కుదిపి" ఎవరో బెల్ కొడుతున్నారు [illegible]" అన్నాను.

బతుకంతా ఓ పెద్ద ఆవులింతగా భావించే పురుషోత్తమరావుగారు నిద్రాభంగం అయినందుకు విసుక్కుంటూ, సణుక్కుంటూ వెళ్లి తలుపుతీశారు. నేను వంటింట్లోకి జారుకున్నాను. ఆవతలి వ్యక్తిని చూడగానే శ్రీవారి బద్ధకయుక్త నిద్రమత్తు హుష్ కాకీ అయింది.

"[illegible]! ఉషా!..." అని [illegible] వారేలా అరుస్తూ "[illegible] రావోయ్ రాధాకృష్ణ...' 'అని [illegible]

ఛా! ఆటస్టాక్ [illegible]టింగ్‌లా అయోమయంగా వున్న హాల్లోకి ఆ రాధాకృష్ణని ఆయన ఎలా ఆహ్వానిస్తున్నాడో! ఆ సదరు శాల్తీ లోపలికి ఎలా అడుగుపెడుతున్నాడో! చూడ కుతూహలంబై వంటింట్లోంచి ఓ సారి తొంగిచూశాను.

"ఇహీ!" అని గుర్రం పళ్లను ఓసారి ఇకిలించి అడుగు ఏదో వస్తువుమీద వేసి జారిపడబోయి తమాయించుకుని ఇంకోసారి గుర్రం పళ్లను నకిలించి అలాగే ధబ్బున ఓ కుర్చీలో కూలబడ్డాడు రాధాకృష్ణ

మళ్లీ ఉషా!గిషా! అని అరుస్తారని ముందే "ఏవండీ, ఓ, సారిలారండి" అని పిలిచాను.

"వస్తున్నా" అని ఫ్రిజ్‌లోని నీళ్లు తీసి సీసా ఎత్తి

మీద ప్రమాణం తీసుకున్నాను—నాకు తెలిసి ఎవరికి నా రక్తం అవసరపడినా దానం చేస్తానని. ఈ పుణ్యాన్ని నాకు మిగల్చండి"

"బాగా చెప్పావు బాబూ—నిస్వార్థ రక్తదానం చాలా గొప్పది. అసలు రక్తదానం వలన నష్టం లేదు సరికదా—పైగా మంచిది కూడా. దేవుడు నీకు దీర్ఘాయుష్షునిస్తాడు"

"నమస్కారమండి. ప్రక్క రూంలో ఈ రోజు డిశ్చార్జ్ అయిన పేషెంటు నా స్నేహితుడు. అతని కోసం వస్తే మీ అబ్బాయి విషయం తెలిసింది. వస్తానండి. మళ్లీ సాయంత్రం వస్తాను. అవసరమయితే రాత్రి యిక్కడే వుంటాను"

◐ ◐ ◐

ఇంక భయం లేదన్న వార్తతో బాటు, కొడుకుని ఆపరేషన్ థియేటర్నుంచి రూంలోకి తెచ్చుకుని, ఆందోళన దూరం కాగా ఆనందాన్ని పోగు చేసుకుంటూ ధైర్యంగా కబుర్లు చెప్పుకుంటుండగా—

తలుపు తెరుచుకుంది.

నర్సు! ఆమె ముఖంలో ఆందోళన.

"సార్—ఇందాక మీ అబ్బాయికి రక్తం యిచ్చిన కుర్రాడు మిమ్మల్ని చూడాలంటున్నాడు"

"అదేవిటీ అతనింకా యిక్కడే వున్నాడా? డబ్బులిస్తే వద్దన్నాడూ—మళ్లీ యివ్వడేవిటీ?!!"

"మీకు తెలియదా?!"

"ఏవిటీ?"

"బజారంతా మూసేసినా నర్సింగ్‌హోం తెరిచి వుందని అల్లరి మూకలు రాళ్లు విసిరారు. సరిగ్గా అదే సమయంలో ఈ కుర్రాడు బయటకు వెళ్లాడు. రాళ్ల దెబ్బలు తగిలి అతనికి బలమైన గాయాలయ్యాయి. బాగా రక్తం పోయింది. బి పాజిటివ్ రక్తం కావాలి. అతన్ని ఎలాగయినా బ్రతికించాలని మా డాక్టర్లు ప్రయత్నిస్తున్నారు. ఇంకా కొంచెం స్పృహ వుంది. ఆ కుర్రాడు మిమ్మల్నొకసారి చూడాలంటున్నాడు. వెంటనే రండి" అంటూ బయటకు పరుగెత్తింది.

ఎవ్వరిలోనూ కదలిక లేదు.

స్థాణువయిపోయిన భీమశంకరం నెమ్మదిగా తేరుకుని, లేచి నిలబడ్డాడు. చటుక్కున చెయ్యి పట్టుకుంది పద్మావతమ్మ. లేచి భర్తతో గుమ్మం దాకా వచ్చి "మీది బి గ్రూపే అన్నారుగా. కొంప దీసి రక్తం అడుగుతాడేమో— ఇస్తారా, ఏవిటీ—నా మీదొట్టే" అంది రహస్యంగా భయం భయంగా భర్తకు చేరువై. "నాకా మాత్రం తెలీదూ—కావాలంటే ఓ అయిదొందలు పడేస్తానుగానీ..." అంటూ ధైర్యం కలిగిస్తూ నవ్వి ఆమె వీపు తట్టి "అబ్బాయిని చూస్తుండు—ఇప్పుడే వస్తా" అంటూ బయటకు నడిచాడు.

తల అంతా కట్లతో స్ట్రెచర్ మీద శవంలా పడుకుని వున్నాడు కిరీటి. కాళ్లకు పది కిలో రాళ్లు కట్టుకున్నట్లు బరువుగా ఈడ్చుతున్నట్లు పడ్డాయి భీమశంకరం అడుగులు అటువైపు

నెమ్మదిగా తెరచుకున్నాయి కిరీటి కళ్లు

లోపల బితుకు బితుకుమంటున్నా బాధని నటించడానికి చాలా కష్టపడుతున్నాడు భీమశంకరం. రక్తం గురించి ఎత్తగానే తన వల్ల కాదని చెప్పడానికి స్తుతిమెత్తని పదాల కోసం, భావ ప్రకటనల కోసం అతి వేగంగా వెతుక్కుంటున్నాడాయన.

తనకు దగ్గరగా రమ్మన్నట్లుగా తల ఆడించాడు కిరీటి.

భయం భయంగా దగ్గరకు వెళ్లాడు భీమశంకరం.

రెండుసార్లు పెదవులు విప్పి, ఏదో మాట్లాడ్డానికి ప్రయత్నించి, విఫలుడై బాధగా మూలిగాడు కిరీటి.

భీమశంకరం గుండెలు పిచపిచమంటున్నాయి.

అతి కష్టం మీద పెదవులు విప్పాడు కిరీటి. "సారీ—నేను... సాయంత్రం... రాలేను..." అతని పెదవులు మూతపడ్డాయి. చూపు ఆసుపత్రి స్టాఫ్ వైపు మళ్లింది. స్ట్రెచర్ ఐ.సి. యూనిట్‌లోకి వెళ్లింది.

బలమయిన ఆయుధం ఏదో గుండెల్లో గుచ్చుకున్నట్లుగా వుంది భీమశంకరానికి

